జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 300 | హైదరాబాద్, జనవరి 10 బుధవారం 2024 | 8 పేజీలు | వెల : 5.00



# కాళేశ్వరంపై విజిలెన్స్ తనిఖీలు



మహదేవ్‌పూర్ డివిజనల్ ఇంజనీర్ ఆఫీస్‌లో తనిఖీలు

## ఈఎన్సీ ఆఫీసుతో పాటు 12 చోట్ల సోదాలు

- తనిఖీల్లో పాల్గొన్న 50 మంది ఆఫీసర్లు
- ఉదయం నుంచి కొనసాగుతున్న రెయిడ్స్
- మహదేవ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు ఫైళ్లు
- మేడిగడ్డ, కన్నెపల్లి పంప్ హౌస్‌ల ఆఫీసుల్లోనూ..
- జలసౌధలోనే ఉన్న ఈఎన్సీ మురళీధర్ రావు

**కాళేశ్వరం ప్రజాపాలన ప్రతినిధి:** కాళేశ్వరం ప్రాజెక్టు పై విజిలెన్స్ తనిఖీలు మొదలయ్యాయి. ఇవాళ ఉదయం నుంచి జలసౌధలోని ఈఎన్సీ ఆఫీసుతో పాటు ఉమ్మడి కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల్లోని 12 ఆఫీసుల్లో 50 మంది విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మహదేవ్ పూర్ లోని నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన అధికారులు రికార్డులు సీజ్ చేసి హైదరాబాద్ తీసుకెళ్లారు. ఎల్‌ఎండీ కాలనీలోని కాళేశ్వరం అనుబంధ ఇరిగేషన్ ఆఫీసులోనూ తనిఖీలు చేశారు. అక్కడి నుంచి రికార్డులను అధికారులు

02

# బీసీ అభ్యర్థే మా ముఖ్యమంత్రి

### అవినీతి రహిత పాలన, ప్రతీ కుటుంబాన్ని లక్షలాదికారుల్ని చేయడమే మా లక్ష్యం

### ఆల్‌తెలుగుప్రజాపార్టీ అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్యారావు





విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: చట్టసభల్లో ప్రతి కులానికి సమన్యాయం చేయాలని దృఢ సంకల్పంతో ఆవిష్కృతమైన "ఆల్ తెలుగు ప్రజాపార్టీ" ఆంధ్రప్రదేశ్ లో పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకుల నియామకం కోసం విజయవాడ గవర్నర్ పేటలోని శ్రీ శారదా టవర్స్ లో మంగళవారం పార్టీ ఆఫీసులో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావే శంలో ముఖ్య అతిధిగా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే 12 గ్యారెంటీ లను అమలు చేస్తామని, ఇప్పటి వరకు బీసీ కులస్తులు ఒక్కరు కూడా ముఖ్యమంత్రి కాలేదని, రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీ వర్గం నుండి ముఖ్యమంత్రి చేయడ మే తమ లక్ష్యం అని, అప్పుడే బీసీ లకు న్యాయం జరిగినట్లు భావించాలని పేర్కొన్నారు. అన్ ఎంప్లాయ్‌మెంట్ హటావో అనే కార్యక్రమాన్ని రూపొందించామని, ప్రతీ జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన వారికోసం డార్మిటరీ లను నిర్మించి అందులో ఉద్యోగ శిక్షణ ఇప్పిస్తామని, ఉద్యోగం పొందిన తరువాత డార్మిటరీ నుండి బయటకు వచ్చే వరకు అన్ని ఉచిత సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 65 శాతం మాత్రమే వ్యవసాయం జరుగుతుందని, ఉత్పత్తి పెరిగేలా ప్రతీ పేద కుటుంబానికి మూడు ఎకరాల భూమిని ఇస్తామని, పాల ఉత్పత్తి పెరగడం కోసం ఎన్ని గేదెలనైనా సబ్సిడీ రూపంలో ప్రజలకు అందిస్తామని, పుట్టిన ప్రతీ బిడ్డ పేరుపై లక్ష రూపాయలు బాండ్ ఇస్తామని, పావలా వడ్డీకే పదిలక్షల రూపాయల ఋణాలు ఇస్తామని తద్వారా కులవృత్తులు చేసుకునే వారికి లబ్ది జరుగుతుందన్నారు. రజక, నాయి బ్రాహ్మణ, కల్లు గీత, కుమ్మరి, కమ్మరి కార్మికులు వంటి ప్రతీ కులానికి లబ్ది చేకూరే విధంగా తమ పార్టీ మేనిఫెస్టో రూపొందించామని, ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందేలా చేస్తామని, పేదల చెంతకే న్యాయం అన్న విధంగా పేద ప్రజలు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కకుండా ఇరు వర్గాల వారికి న్యాయవాదులను కేటాయించి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అగ్రకుల పేదలకు కూడా వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. అవినీతి రహిత పాలన అందించడం కోసం ప్రతీ కాంట్రాక్టు కు ముందు, తరువాత శ్వేత పత్రం విడుదల చేస్తామని తాము అధికారంలోకి రావడం తోనే తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన 12 గ్యారెంటీ లను, 9 ప్రగతి వరాలను అమలు చేస్తామని, అణగారిన వర్గాల కోసం వస్తున్న ఆల్ తెలుగు ప్రజాపార్టీ కి ప్రజలం దరు మద్దత్తు ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్టేట్ స్పోక్స్ పర్సన్ డాక్టర్ తమనం విజయ్ కుమార్, స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కటికల రవికుమార్, చింతల కృష్ణ, ద్రాక్షారం సూరిబాబు, రిక్కా గురుమూర్తి, ధనాలకోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎవరికీ తలవంచం: భట్టి విక్రమార్క



హైదరాబాద్: తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఎవరికీ తలవంచేది లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. "ఫార్ములా ఈ-రేస్ నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి ఏదో నష్టం జరిగిందని విమర్శిస్తున్నారు. (మిగతా 2లో..)

## కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో అసహనం మొదలైంది: కేటీఆర్



హైదరాబాద్: ఖమ్మం లాంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ప్రజలు బీఆర్ఎస్‌ని పూర్తిగా తిరస్కరించలేదని, అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలే నిదర్శనమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. (మిగతా 2లో..)

# గళం, బలం, దళం..

## పార్లమెంట్ ఎన్నికల కోసం.. మళ్లీ అదే సెంటిమెంట్‌తో రంగంలోకి దిగుతున్న కేసీఆర్..




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుందా? తెలంగాణ అస్థిత్వంతోనే పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ వెళుందా..? తెలంగాణ వాదమే తమకు శ్రీరామరక్షగా బీఆర్ఎస్ భావిస్తోందా..? గతంలో తమది జాతీయ పార్టీగా చెప్పుకున్న బీఆర్ఎస్ పార్టీ మరోసారి ప్రాంతీయ వాదాన్ని తెరపైకి తీసుకురావడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది. పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, కేసీఆర్ మాస్ ఇమేజ్ తో ఎన్నికల బరిలోకి దిగిన గులాబీ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వలేదు. ఈ తరుణంలోనే పార్లమెంట్ ఎన్నికలు సైతం దగ్గరకు వచ్చాయి. త్వరలోనే లోక్ సభ ఎన్నికలు జరగనుండటంతో.. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ వాదాన్ని, రాష్ట్ర సెంటిమెంట్‌ను తెరపైకి తీసుకువస్తోంది. అయితే, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం.. తెలంగాణ ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. రెండు సార్లు అధికార పగ్గాలు చేపట్టింది. ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీగా ఉన్న పేరును బిఆర్ఎస్ పార్టీగా మార్చుకుంది. బిఆర్ఎస్ పేరుతోనే మూడవ సారి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లిన పార్టీకి నిరాశ తప్పలేదు. దీంతో పార్టీ పేరును మార్చడం ద్వారా తెలంగాణ ఉద్యమ మూలాలను మర్చిపోయినట్లు అయిందనే చర్చ జరుగుతోంది. ఇక త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మెరుగైన ఫలితాలు రావాలంటే తెలంగాణ ఉద్యమ నినాదం, అస్తిత్వం తమకు శ్రీరామరక్షగా పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఇప్పటికే తెలంగాణ గళం, తెలంగాణ దళం పేరుతో పార్టీ బ్యానర్లు మార్చేసింది. పార్టీ ఆఫీస్ లోనూ ప్రెస్ మీట్ బ్యాగ్రౌండ్ మార్చేసింది. అందులో భాగంగానే పార్లమెంట్ (మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS | SNEHA CLUB – PAY BACK TO SOCIETY
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS – 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- — రూ. 11,000/-
రూ. 5,00,000/- — రూ. 55.000/-
రూ. 10,00,000/- — రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 | చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3, మూడవ అంతస్తు, దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# కాళేశ్వరంపై విజిలెన్స్ తనిఖీలు

మొదటిపేజీ తరువాయి



తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. మేడిగడ్డ, కన్నెపల్లి పంప్ హౌస్ లకు సంబంధించిన కార్యాలయాల్లోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయిన నేపథ్యంలో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. సెంట్రల్ డ్యాం సేఫ్టీ అధికారులు సైతం మేడిగడ్డ లోపాలను ఎత్తి చూపారు. ప్రాజెక్టు నిర్మాణంలోనే లోపాలున్నాయని తేల్చిన సంగతి తెలిసిందే. దీనిపై జ్యుడిషియల్ విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎల్ఎండీ కాలనీలో ఉన్న కాళేశ్వరం అనుబంధ కార్యాలయంలో ఫైళ్లు మిస్సయ్యాయని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ తనిఖీలు చేయిస్తున్నట్టు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం ప్లానింగ్ లోపమా..? నిర్మాణం నాసిరకంగా జరిగిందా..? అనే విషయాలను విజిలెన్స్ అధికారులు తేల్చే అవకాశం ఉంది.

**ఉదయమే జలసౌధకు..**

ఇవాళ ఢిల్లీలో కేఆర్ఎంబీ (కృష్ణారివర్ మేనేజ్ మెంట్ బోర్డు) సమావేశం ఉంది. ఆ సమావేశానికి రాష్ట్రం నుంచి అధికారులు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉదయమే విజిలెన్స్ అధికారుల టీం జలసౌధలోని రెండు, నాలుగు అంతస్థుల్లో ఉన్న ఈఎన్సీ ఆఫీసు, అనుబంధ కార్యాలయాల్లో తనిఖీలకు ఉపక్రమించింది. దీంతో ఈఎన్సీ మురళీధర్ రావుతోపాటు మిగతా అధికారులు ఆఫీసుల్లోనే ఉండిపోయారు. ఈఎన్సీగా మురళీధర్ రావు టర్మ్ లోనే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ లాంటి పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం సాగింది. ఈ సమయంలో కొంత కాలం ఇరిగేషన్ కార్యదర్శిగా కొంత కాలం రజత్ కుమార్ వ్యవహరించారు. ఆయన ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ఆ బాధ్యతలను స్మితా సబర్వాల్ చూశారు. విజిలెన్స్ తనిఖీల్లో ఏం బయటపడుతుందోననే టెన్షన్ ఇరిగేషన్ అధికారుల్లో పట్టుకుంది.

## గళం, బలం, దళం..

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గ సమీక్ష సమావేశాల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ గళం, తెలంగాణ బలం, తెలంగాణ దళం అంటూ.. తెలంగాణ అస్తిత్వ నినాదాన్ని తెరపైకి తెచ్చారు. ఈ నినాదంతోనే పార్లమెంట్ ఎన్నికలకు వెళ్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ పార్టీగా పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ సన్నాహాలను ప్రారంభించింది. ఇక తమ పార్టీ పేరును బిఆర్ఎస్ పార్టీగా మార్చిన తర్వాత దేశ వ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఏపీ విభాగానికి రాష్ట్ర అధ్యక్షుడుని నియమించారు. మరోవైపు మహారాష్ట్రలో మూడు సార్లు కేసీఆర్ పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పలువురు నేతల్ని పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా సమావేశాల్లో దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీని విస్తరిస్తామని కేసీఆర్ చెప్పారు. రైతు సమస్యలే ప్రధాన అజెండాగా బిఆర్ఎస్ పార్టీ ముందుకు వెళ్తుందని గులాబీ బాస్ తెలిపారు. కానీ పరిస్థితులు మారాయి. అధికారం కోల్పోవడంతో మళ్లీ జై తెలంగాణ అంటూ ప్రజల్లోకి వెళ్లనుంది %దీ=నా%. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి అనే తరహాలో గులాబీ పార్టీ ఆలోచిస్తుంది.

## కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో అసహనం మొదలైంది: కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో 39 ఎమ్మెల్యే స్థానాలను గెలిచామని, మరో 11 స్థానాలు అత్యల్ప మెజారిటీతో చేజారిపోయాయని తెలిపారు.'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెల దాటింది. వచ్చిన తెల్లారినించే హామీలు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పుడు కాలయాపన చేస్తున్నది. ఎన్నికల ముందు కంటే భిన్నంగా కాంగ్రెస్ వ్యవహరించడంపట్ల ప్రజల్లో అసహనం మొదలైంది' అని వ్యాఖ్యానించారు.'ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ సొంతం. గత చరిత్రను పరిశీలిస్తే ఆ విషయం అర్థమవుతుంది. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎన్టీఆర్ నేతృత్వంలోని టీడీపీని తిరస్కరించారు. కాంగ్రెస్‌ను గెలిపించారు. అయితే ఆ తర్వాత ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయింది. లోకసభ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యింది. ఆ ఎన్నికల్లో టీడీపీ భారీ మెజారిటీతో గెలిచింది. ఈ వాస్తవాన్ని మరువగూడదు' అని కేటీఆర్ గుర్తుచేశారు.

## రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎవరికీ తలవంచం: భట్టి విక్రమార్క

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం, ఫార్ములా ఈ-రేస్, ఏస్ నెక్స్ట్ జెన్ మధ్య ట్రై పార్టీ అగ్రిమెంట్ జరిగింది. ఒప్పందం ప్రకారం ప్రభుత్వం ట్రాక్ సదుపాయం కల్పించాలి. రేస్ ద్వారా టికెట్లు అమ్ముకొని లబ్ధిపొందాలని ఏస్ నెక్స్ట్‌జెన్ సంస్థ భావించింది. ట్రై పార్టీ ఒప్పందాన్ని బై పార్టీ అగ్రిమెంట్‌గా మార్చేశారు. రేస్‌కు సంబంధించి రూ. 110 కోట్లు చెల్లించి అనుమతులు ఇప్పించాలని నిబంధన. రూ. 55 కోట్లు చెల్లించారు.. ఇంకా రూ. 55 కోట్లు చెల్లించాలని నోటీసు వచ్చింది. బిజినెస్ రూల్స్‌కు భిన్నంగా గత ప్రభుత్వం తప్పిదం చేసింది. రాష్ట్ర వనరులను తాకట్టు పెట్టింది. ట్రాక్ కోసం రూ. 20కోట్లు ఖర్చు పెట్టారు. హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ. 35 కోట్లు ఖర్చు పెట్టింది. రేస్ సందర్భంగా వారం పది రోజులు రోడ్లు బ్లాక్ చేశారు. ఏజెన్సీ కంపెనీ మాత్రం టికెట్లు అమ్ముకొని వెళ్లిపోయింది. దీని ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం ఉండదు" అని వివరించారు.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, జనవరి 09, ( ప్రజాపాలన ) : రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తనను అత్యధిక మేజార్టీతో గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ చేపట్టిన కృతజ్ఞతా యాత్ర మంగళవారం చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బీ.నగర్ వద్ద ప్రారంభమై పద్మశాలి నగర్, వివేకానంద నగర్, శ్రీనివాస్ నగర్ ల మీదుగా కొనసాగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ తనను భారీ మేజార్టీతో విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లప్పుడు రుణ పడి ఉంటానన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరచడమే తన లక్ష్యమన్నారు. తమ ప్రతినిధిగా నన్ను భావిస్తూ ముచ్చటగా మూడవ సారి రాష్ట్రంలోనే 85576 ఓట్ల అత్యధిక మెజారిటీతో అసెంబ్లీ వైపు అడుగులు వేయించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు కృతజ్ఞతలు చేయడమే ఎజెండాగా ఈ యాత్ర ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, మక్సూద్ అలీ, కే.పీ. వెంకటేష్ గౌడ్, ప్రకాష్, ప్రభాకర్ గుప్తా, కోయ్యాడ సురేష్, రాజ బ్రహ్మం నర్సయ్య, బాల్ రాజ్, ఉమా శంకర్, జగన్, స్వర్ణలతా రెడ్డి, చందు, విజయ లక్ష్మీ, చింతల్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు స్వప్న, మాలతి, గోపాల్, అలీ, చాంద్ పాషా, మమత, నరసింహ, పుందరీకం, గుండప్ప, ఏసప్ప, కాలనీ అధ్యక్షులు సాయి, జ్యోతి, భావన, స్వరూప, కాలనీ అద్యక్షులు దాసరి నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి జి.నాగేష్, కోశాధికారి మేకల శంకర్, గోపాల్, రామకృష్ణ, వెంకట స్వామి, విఠల్, రవీందర్, దాసరి శ్రీనివాస్, డి.పాండు, స్వప్న, విజయలక్ష్మి, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 9 :అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కలిసి పోలీసు, రెవెన్యూ, గనుల శాఖల అధికారులతో జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమంగా తరలించడాన్ని నియంత్రించేందుకు పోలీసు, రెవెన్యూ, గనుల శాఖల అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలించే ప్రాంతాలను 24 గంటలు పర్యవేక్షించాలని, వాహనాలను తనిఖీ చేసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల యజమానులకు 2 సార్లు జరిమానా విధించాలని, అయినప్పటికీ అక్రమ రవాణాను కొనసాగిస్తే కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న ప్రాంతాలైన కాలేజ్రోడ్, పాత మంచిర్యాల, ముల్కల్ల ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ అధికారి బాలు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఈ. ఈ. వెంకటేశ్వర్లు, ఎ.సి.పి.లు, తిరుపతిరెడ్డి, సదయ్య, మోహన్, మంచిర్యాల, హాజీపూర్ తహశిల్దార్లు కె.వై.ప్రతాప్, శశికుమార్, భూగర్భ జల శాఖ అధికారి గణేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు: జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా (కాగజ్ నగర్) జనవరి 09(ప్రజా పాలన, ప్రతినిధి) : జిల్లాలోని కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్,లో శరత్ మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రిని, హన్మకొండ వారి ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ అధికారులు,సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీసుల కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసే పోలీసులు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలుగుతారని అన్నారు. ప్రస్తుతం డిజిటల్ యుగములో టీవీ మొబైల్ అధికంగా అవుతున్నాయని, ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత జీవితంలో ఆరోగ్యం కోసం రోజుకో ఒక గంట అయినా వ్యాయామం కోసం సమయం కేటాయించాలని కోరారు. త్వరలో ఈ కంటి వైద్య శిబిరాన్ని ఆసిఫాబాద్ లో కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎస్పీ, డీఎస్పీ, సిఐలు, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ హెూంగార్డ్స్, లు, కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.

## నిర్ణీత గడువులోగా సి.ఎం.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 9 : జిల్లాలో రైస్ మిల్లర్లకు కేటాయించిన సి.ఎం.ఆర్. ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్తో కలిసి పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్మిల్లర్లతో సి.ఎం.ఆర్. ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 వానాకాలం సంబంధించిన సి.ఎం. ఆర్. లక్ష్యాలను ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రబీలో 45 వేల మెట్రిక్ టన్నులు, ఖరీఫ్లో 34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత సి.ఎం. ఆర్. పంపించవలసి ఉందని, త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిల్లులకు చేరుకొని మర పట్టించిన ధాన్యాన్ని సి.ఎం.ఆర్. డెలివరీస్ క్రింద భారత ఆహార సంస్థకు ఇవ్వవలసిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లాల వారిగా మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా తప్పనిసరిగా మిల్లింగ్ చేసి సకాలంలో పంపించాలని తెలిపారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలని, 20 రోజులు ఎలాంటి సెలవులు లేకుండా పూర్తి సమయం మిల్లులు నడిపించాలని తెలిపారు. రైస్ మిల్లులలో సి.ఎం.ఆర్. పెండింగ్ ఉన్నట్లయితే మళ్ళీ ధాన్యం కేటాయించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని రైసిమిల్లుల యజమానులు లక్ష్యాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా, కూలీలు, ఇతర కారణాలు లేకుండా లక్ష్యసాధనకు కృషి చేయాలని, ప్రతి మిల్లుకు కేటాయించిన లక్ష్యాల వారిగా పరిశీలన చేసి సి.ఎం.ఆర్. పూర్తి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మిల్లు సీజ్ చేయడం జరుగుతుందని మిల్లుల నుండి సి.ఎం. ఆర్. పంపించే వాహనాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో రెవెన్యూ, సంబంధిత అధికారులు పరిశీలన చేయవలసి ఉంటుందని, గన్నీ సంచుల కొరత ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వచ్చే శుక్రవారం రోజున సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ లక్ష్యాల సాధనపై పరిశీలన చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## టాస్క్ శిక్షణ తరగతులు ప్రారంభం

**జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 09 (ప్రజాపాలన, ప్రతినిధి) : నిరుద్యోగ యువతీ యువకులు టాస్క్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. మంగళవారంజిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్లో జిల్లా ఎగ్జామినేషన్ అధికారి మరియాల ఉదయ్ బాబుతో కలిసి, విద్యాశాఖ అధికారి అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని టాస్క్ వారి బేసిక్ ఐటి స్కిల్, సాఫ్ట్ స్కిల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాస్క్ ద్వారా ప్రతి ఒక్కరూ టెక్నికల్ జ్ఞానాన్ని పొందవచ్చని అన్నారు. టాస్క్ శిక్షణలోకాకుండా అనేక రకమైన కంప్యూటర్ సంబంధిత శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ టాస్క్ సేవలు సద్వినియోగం చేసుకుని కంప్యూటర్ రంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రీజినల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల నివేదిక అందించాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**





ప్రజాపాలన, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 08 : జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు,లతో కలిసి పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నిర్వహణపై సెక్టార్ అధికారులు, తహసీల్దారులు, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాబోవు పార్లమెంట్ ఎన్నికల కొరకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ఆయా పోలింగ్ కేంద్రాలలో వల్నరబిలిటీ మ్యాపింగ్ తయారుచేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టార్ పరిధిలోని రూట్లలో ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో 87 సెక్టార్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, గత శాసనసభ ఎన్నికలలో జరిగిన సంఘటనలు, కేసుల వివరాల నివేదికలు పూర్తిస్థాయిలో అందించాలని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలను సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి సజావుగా సాగేలా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ ఆర్డి ఓ కాసబోయిన సురేష్, డిఎస్పి లు వెంకటరమణ, కరుణాకర్, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం సుబ్రహ్మణ్యస్వామి అభిషేకాలు



మధిర జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ ధర్మశాస్త్ర స్వామి అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం నాడు సుబ్రహ్మణ్య స్వామి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ప్రతి మంగళవారంనాడు శ్రీ నాగేంద్ర స్వామి ఉప ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వ్యవసాయ అభివృద్ధి కొరకు ,విద్యాభివృద్ధి కొరకు, ఉద్యోగ అభివృద్ధి కొరకు, వ్యాపార అభివృద్ధి కొరకు, ఆరోగ్య అభివృద్ధి కొరకు ,వివాహ సమస్యల పరిష్కారం కొరకు, సంతాన లబ్ధి కొరకు, సకల నాగదోష నివారణ కొరకు శ్రీ నాగేంద్ర స్వామి ఉప ఆలయం నందు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

## నా భర్త ను కాపాడండి.. అని బోరున విలపిస్తున్న నిరుపేద కుటుంబం



మధిర జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మధిర పట్టణానికి చెందిన కొండ ఆంజనేయులు 29 ఆరోగ్యం అత్యంత దయని స్థితిలో ఉండటంతో దాతల సహకారం కోరుతున్నారు. కాలేయం సమస్య తో బాధపడుతున్న ఆంజనేయులు కు వైద్య ఖర్చుల కొరకై ఎంతో ధనం అవసరమవుతాయని రెక్క ఆడితే గాని డొక్కాడని వారి కుటుంబ పరిస్థితి ఎవరికి చెప్పుకోలేని విధంగా ఉన్న.భార్య ఇళ్లల్లో పాచి పని చేసుకుంటూ ఇద్దరు చిన్న పిల్లలకు ఒక ముద్ద అన్నం పెడుతూ ఉంది.రోజు వైద్య ఖర్చులకు వేలల్లో ధనం వెచ్చించాలంటే తన స్తోమత సరిపోకపోవడంతో నా భర్తను బ్రతికించండి అంటూ భార్య వేడుకుంటు దాతల ఆర్థిక సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. దయచేసి మీకు తోచినంత ఆర్థిక సహకారం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని భార్య ప్రమీల వేడుకుంటున్నారు. దాతలు మీకు తోచినంత ఫోన్ పే నెంబర్9704265758.ఫోన్ పే లో గొల్ల మందల గోపయ్య అని వస్తుందినంబరుకు మీ సహాయం అందించాలని లేదా వివరాలకు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి లకు తెలియజేయగలరని కోరుతున్నారు.7702649709 తెలుపగలరని ఆదుకోమని ఆర్కే ఫౌండేషన్ తెలిపింది.


## బాబు గాడి జాబు విజయవంతం



మధిర 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలోతెలంగాణ ఉపముఖ్యమంత్రి .మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇటీవలె ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎ.ఆర్.సమీర్ టాకీస్ యుట్యూబ్ ఛానల్ లో విడుదలైన ఖాజీపురం గ్రామానికి చెందిన యువదర్శకుడు ఎ.ఆర్.సమీర్ రచన,దర్శకత్వంలో రూపొందించబడిన బాబు గాడి జాబు చిత్రం ప్రేక్షకుల మనస్సు దోచుకోని విజయవంతంగా రన్ అవుతుంది ఆయన తెలిపారు.

## గుణాత్మక విద్య అందించటమే మన ప్రధాన లక్ష్యం: నోడల్ అధికారి శ్రీ ముమ్వా వెంకటేశ్వర్లు

మధిర రూరల్ జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలో



మాటూరు కాంప్లెక్స్ సమావేశం ప్రాథమికోన్నత పాఠశాల ఆత్కూర్ వేదికగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ చెరుపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మధిర మండల నోడల్ అధికారి శ్రీ ముమ్వా వెంకటేశ్వర్లు హాజరై, తొలిమెట్టు అమలు పై సందేశం ఇస్తూ, పిల్లలందరూ చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయగల్గడమే "తొలిమెట్టు" ప్రధానలక్ష్యం అని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాదిరి పాఠ్య బోధన శ్రీమతి డి కవిత పిఎస్ మాటూరు జి కేశవులు పిఎస్ మర్లపాడు చేశారు ఈ సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ రిసోర్స్ పర్సన్ యం డి జమీర్ ,అసిస్టెంట్ సెక్రటరీ సంగు కృష్ణాంజనేయులు, ఆతిథ్యం ఇచ్చిన యు పి ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్యామ్ ప్రసాద్, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్యనే మురుగు..

- కనీస సదుపాయాలు కరువు
- అధ్వానంగా రోడ్లు
- అసంపూర్తిగా వాటర్ పైపులైన్లు
- ఇది క్యాతన్ పల్లి 7 వ వార్డు దుస్థితి



మంచిర్యాల టౌన్, జనవరి 09, ప్రజాపాలన : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 7 వ వార్డు గద్దెరాగడి వాసులు సమస్యలతో సతమతమవుతున్నారు. కొత్త మున్సిపాలిటీ ఏర్పడిన మౌలిక సదుపాయాలు కరువవయ్యాయి. ప్రధానంగా డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్లు, పారిశుధ్యం తదితర సమస్యలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కాలనీవాసులు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి డ్రైనేజీ నీరంతా వచ్చి ఇక్కడ ఇండ్ల మధ్యలో చేరుతుంది. ఈ మురుగునీరు బయటకు వెళ్ళే కాలువలు ఆక్రమణకు గురై, వాటి స్థానంలో కట్టడాలు నిర్మించడంతో ఈ దుస్థితి ఏర్పడిందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇండ్ల మధ్యలో నిలిచిన మురుగు క్రమంగా భూమిలోకి ఇంకి పోవడంతో బోరు బావులలోని నీరు కలుషితం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు రోడ్డు పై నిలువడం తో పాదచారులకు రాకపోకలకు ఆటంకం కలుగుతుంది.వార్డు లోని త్రాగునీరు పైపులైన్ అసంపూర్తిగా ఉండడంతో త్రాగునీటికి సైతం నోచుకోలేక పోతున్నారు. అటు బోరు బావుల నుంచి కలుషితమైన నీరు రావడం ఇటు త్రాగునీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతర్గత రోడ్లు అద్వానంగా ఉన్నాయి ఎక్కడ చూసినా మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయి. గల్లిలలో సి సి రోడ్లు వేయలేదు. డ్రైనేజీలు, వాటర్ పైప్ లైన్ లు ఏర్పాటు చేయలేదు కానీ నూతన నిర్మాణాలకు మాత్రం అనుమతులు పుష్కలంగా ఇస్తున్నారని మండిపడుతున్నారు. దీనికి తోడు వార సంత పక్కనే నిర్వహించడం, సంత అనంతరం పారిశుధ్య కార్మికులు చెత్త సేకరించకపోవడం తో మరింత ఇబ్బంది కలుగుతుంది.

**రోజుల తరబడి ఇబ్బంది**

వార్డులో సమస్యలతో రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నాం. డ్రైనేజీ త్రాగునీరు రోడ్లు పారిశుధ్య సమస్య పై పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు మొక్కుబడి చర్యలు చేపట్టి చేతులు దులుపకుంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి. ముడిమాడుగు మల్లేష్ స్థానికుడు

## గ్రేటర్ ఆదాయానికి గండి కొడుతున్న యాడ్ సంస్థలపై చర్యలు తీసుకోండి

**ప్రభుత్వానికి న్యాయవాది రాపోలు భాస్కర్ విజ్ఞప్తి**




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): మహానగరం పాలకమండలి ఆదాయానికి భారీ స్థాయిలో గండి కొడుతున్న కార్పొరేట్ యాడ్ సంస్థల అక్రమాలను అరికట్టాలని న్యాయవాది రాపోలు భాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శోభా రెడ్డి, గణేష్ లతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా జంట నగరాల పరిధిలో యాడ్స్ నిర్వహణ కొనసాగుతుందని అన్నారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 68 కు విరుద్ధంగా ప్రకటనలను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో బడా యాడ్ సంస్థల అవినీతి అక్రమాలు వారికి వత్తాసు పలుకుతున్న జిహెచ్ఎంసి అధికారుల పై సమగ్ర విచారణ జరిపేలా ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు ఆయన చెప్పారు. ఈ విషయంపై డిజిపి కి సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంత



కుత్బుల్లాపూర్, జనవరి 09, ( ప్రజా పాలన ) : దైవ చింతనతో మానసిక ప్రశాంత కలుగుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని శ్రీ సప్త మాతృక దేవస్థానంలో కాసాని కుటుంబ సభ్యులు , ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ సప్తమాతృక రాధమ్మ దేవిల,(పుష్కర కుంభాభిషేక సహిత) శతచండి యాగ పూర్ణాక పుష్కర మహా కుంభాభిషేకం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దుష్ట శిక్షణ–శిష్ట రక్షణగా ఒక్కో అవతారంలో ఒక్కో అమ్మవారు ఉంటారన్నారు. అమ్మవారిని కొలవడంతో మానసిక ప్రశాంత తో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజ్, ఆగం రాజు ముదిరాజ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్, కొలన్ వీరేందర్ రెడ్డి, కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్లో సమాచారం నమోదు సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 9 :కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాల కొరకు ప్రజలు అందించిన దరఖాస్తుఫారములలో పొందుపరిచిన సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్లో వివరాల నమోదు ప్రక్రియను మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 నుండి 17వ తేదీలోగా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నమోదు విధానంపై తహశీల్దార్లు, మున్సిపల్ వార్డు అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో వార్డుల వారిగా దరఖాస్తు సంఖ్య నమోదు చేసిన అనంతరం కులం, పుట్టిన తేదీ ఆధార్కార్డు, రేషన్కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్లైన్ ఫారంను ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తుఫారములో ఉన్న ప్రకారంగానే నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బానోత్ కోటయ్య దిశ దినకర్మ హాజరైన కాంగ్రెస్ నాయకులు



ఎర్రుపాలెం జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం పరిధిలో కండ్రిక గ్రామంలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న బాణావత్ కొండ నాన్న బాణావత్ కోటయ్య ఇటీవల కాలంలో చనిపోయినారు ఈరోజు వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినకాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య మండల నాయకులు నిడమనూరు వంశీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య పట్టణ డివిజన్ అధ్యక్షులు బొల్లెద్దు రాజేందర్ తదితరులు పాల్గొని నివాళులర్పించినారు

## సెన్సార్ బోర్డ్ సలహా మండలి సభ్యులుగా మహంకాళి లక్ష్మణ్ గొంగులూరి శ్రీనివాస్ శర్మలు నియామకం



మేడిపల్లి, జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్‌కు చెందిన సీనియర్ బీజేపీ నాయకులు మహంకాళి లక్ష్మణ్, గొంగులూరి శ్రీనివాస్ శర్మలు సెన్సార్ బోర్డ్ సలహా మండలి సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్‌నుంచి ఉత్తర్వులు జారీచేశారు. ఉప్పల్ నియోజకవర్గ కేంద్రంగా బీజేపీ నాయకులుగా గత మూడు దశాబ్దాలకు పైగా సేవలందిస్తున్నారు. మహంకాళి లక్ష్మణ్ ఓబిసి మోర్చా నాయకుడుగా వున్నారు. శ్రీనివాస శర్మ కిసాన్ సెల్ నాయకుడుగా పార్టీ పదవులలో కొనసాగుతున్నారు. వీరిరువు సెన్సార్ బోర్డ్ సభ్యులుగా నియమం కావడంతో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వారిని ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు నిర్వహించాలని, పార్టీ బలోపేతానికి మరింత తోడ్పడాలని ప్రభాకర్ ఆకాంక్షించారు. సెన్సార్ బోర్డ్ సభ్యులైన సందర్భంగా లక్ష్మణ్, శ్రీనివాస్ శర్మలను పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొరిగే కృష్ణ, దేవసాని బాలచందర్, రావుల బాలకృష్ణ గౌడ్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, బింగి దశరథ్, ఈగ లక్ష్మణ్ ,కొల్లు బాలరాజు, , భరత్ రెడ్డి, రాజేందర్, రమేష్ తదితరులు వున్నారు.

## సి ఏ ఫలితాలలో సత్తా చాటిన నవ్యశ్రీ



మంచిర్యాల టౌన్, జనవరి 09, ప్రజాపాలన : ఇటీవల విడుదలైన సి ఎ చార్టెడ్ అకౌంట్ ఫలితాలలో మందమర్రికి చెందిన యువతి నవ్య శ్రీ సత్తా చాటుకుంది. పూర్తి వివరాలకు వెళితే సింగరేణి కార్మికుడు వీర వేణి రాజయ్య మంగ దంపతుల కూతురు నవ్య శ్రీ సీఏ లో లో అత్యంత ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణత సాధించింది. మందమర్రి పట్టణంలోని కార్మెల్ హైస్కూల్ నందు విద్యను అభ్యసించి, హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి, సి ఎ గ్రూప్ వన్, లో విజయం సాధించి సి ఎ గ్రూప్ టు లో స్వల్ప మార్కులతో అవకాశం కోల్పోయిన, మరల అకుంఠిత దీక్షతో ప్రయత్నం చేసి సి ఏ గ్రూప్ 2 లో కూడా అధిక మార్కులతో చార్టెడ్ అకౌంట్ గా ఉత్తీర్ణత సాధించి మందమర్రి పట్టణానికి పేరు తీసుకొచ్చింది. సి ఏ ఉత్తీర్ణత సాధించడంతో కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## బాణావత్ కోటయ్య దశదినకర్మ హాజరైన పోలీస్ శాఖ



ఎర్రుపాలెం జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి మండలంలోని కండ్రిక గ్రామంలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న బాణావత్ కొండ నాన్న బాణావత్ కోటయ్య ఇటీవల కాలంలో చనిపోయినారు ఈరోజు వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్ మధిర టౌన్ ఎస్సై రాజేష్ మరియు రూరల్ ఎస్సై రఫీ వీరితో పాటు ఎర్రుపాలెం ఎస్సై సురేష్ మరియు బోనకల్ ఎస్సై సాయి కుమార్ పాల్గొని నివాళులర్పించినారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 10, జనవరి 2024

# రాహుల్ విఫల విన్యాసాలు

రాజకీయాల్లో ప్రజలను మాటలతో మభ్యపెట్టడం, కొత్త కొత్త నినాదాలను సృష్టించడంలో కాంగ్రెస్‌ను మించిన పార్టీ మరేదీ లేదు. ఆ పార్టీ లక్ష్యం ఒక్కటే గాంధీ నెహ్రూల కుటుంబానికి ఏదో రకంగా అధికారం దక్కేలా చూడడం. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ ఇందుకు విఫల పోరాటం చేస్తూనే ఉన్నది. జనవరి 14 నుంచి భారత్ జోడో న్యాయ యాత్రను జరిపేందుకు రాహుల్ గాంధీ సిద్ధమవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. భారత్ జోడోయాత్ర పేరుతో 2022%--%23లో రాహుల్ కొన్ని రాష్ట్రాలు తిరిగారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ యాత్రకు కొద్దిగా పేరు మార్చి మరికొన్ని రాష్ట్రాలు తిరగాలని రాహుల్ నిర్ణయించారు. విభిన్న సామాజిక వర్గాలను కలపడం జోడో యాత్ర లక్ష్యమైతే ఆ వర్గాలను కలపడమే కాక వారికి రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని సమకూర్చేందుకు పోరాడడం తాజా యాత్ర లక్ష్యమని కాంగ్రెస్ చెప్పుకుంది. రాహుల్ గాంధీని ఎన్నిసార్లు ఏ రూపంలో ప్రయోగించినా ఫలితం ఏమీ ఉండదు. 2004లో రాజకీయాల్లో ప్రవేశించిన రాహుల్ గాంధీ ఈ రెండు దశాబ్దాల్లో కాంగ్రెస్ పార్టీపై కానీ, దేశ ప్రజలపై కానీ చూపిన ప్రభావం అంటూ ఏమీ లేదు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా, యువజన కాంగ్రెస్ తదితర అనుబంధ సంస్థల ఇన్‌ఛార్జిగా, ఉపాధ్యక్షుడుగా, చివరకు అధ్యక్షుడుగా ఆయన ఏ బాధ్యత చేపట్టినా విజయవంతం కాలేకపోయారు. 2014 ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఆయనే సారథ్యం వహించారు కదా. ఏమయింది? కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెస్ ఘోరంగా దెబ్బతింది. 2009లో 206 సీట్లు సాధించిన కాంగ్రెస్ 2014లో 44 సీట్లకు పడిపోయింది. 2019 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు ఆయనే ప్రచార సారథ్యం వహించినప్పటికీ లోక్‌సభలో కాంగ్రెస్ పదిశాతం సీట్లను కూడా సాధించలేకపోయింది. దీనితో ఆయన అవమాన భారంతో సీనియర్లను నిందిస్తూ పార్టీ అధ్యక్ష పదవికే రాజీనామా చేశారు. అయినప్పటికీ ఒక కుటుంబానికి విధేయంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాహుల్ తప్ప మరో గత్యంతరం లేకుండా పోయింది. దేశంలో అన్ని వర్గాలను కలుపుతానంటూ జోడోయాత్ర నిర్వహించిన రాహుల్ ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపలేకపోయారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయింది. మధ్యప్రదేశ్‌లో రాహుల్ తన సోదరి ప్రియాంకతో కలిసి 21 నియోజకవర్గాల్లో పర్యటిస్తే కాంగ్రెస్ కేవలం 4సీట్లలో గెలిచింది. ఆయన పర్యటించిన బుర్హాన్‌పూర్, ఇండోర్, మాల్వా, ఉజ్జయిని ప్రాంతాల్లో కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు. రాజస్థాన్‌లో 12 నియోజకవర్గాల్లో రాహుల్ యాత్ర సాగితే వాటిలో కాంగ్రెస్ కేవలం 3 సీట్లు మాత్రమే గెలుచుంది. ఝూల్వార్, దౌసా, సవాయి, మధోపూర్, ఆల్వార్ జిల్లాల ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు. తెలంగాణలో కూడా రాహుల్ యాత్ర వల్ల కాంగ్రెస్‌కు ప్రయోజనం జరిగిందని ప్రగల్భాలు పలుకుతున్నారు కాని 29 నియోజకవర్గాల్లో రాహుల్ పర్యటిస్తే కాంగ్రెస్ కేవలం 12 సీట్లలోనే గెలిచింది. హైదరాబాద్‌తో సహా అనేక ప్రాంతాల్లో రాహుల్ యాత్ర ప్రభావం ఏమీ లేదు. మొదటి విడత యాత్రలోనే రాహుల్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడ్డా మరో విడత యాత్రకోసం రాహుల్‌ను ప్రోత్సహించడం కాంగ్రెస్ భావ దారిద్ర్యానికి నిదర్శనం. రెండో జోడో యాత్రకు రాహుల్ ఎందుకు పూనుకున్నారు? ఈ దేశంలో వివిధ వర్గాలను ఆయన యాత్ర కలుపుతుందట! రాహుల్ జోడో యాత్ర చేయకముందు భారతీయులంతా విడిపోయి ఉన్నారా? నిజానికి ఈ దేశంలో విచ్ఛిన్నకర రాజకీయాలు చేసింది కాంగ్రెస్ పార్టీయే కాదూ? కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు కాంగ్రెస్ హయాంలోనే హింసాకాండతో వేర్పాటువాదంతో భగ్గుమన్నాయి. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో మత కల్లోలాలు జరిగాయి. ఢిల్లీలో 2 వేలమంది సిక్కుల ఊచకోత జరిగింది. కాంగ్రెస్ హయాంలోనే. పంజాబ్‌లో ఆపరేషన్ బ్లూస్టార్ జరిగింది. ఆ పార్టీ ప్రభుత్వాల హయాంలో జరిగినన్ని కుల, మత, ప్రాంతీయ ఘర్షణలు ఏ పార్టీ హయాంలో జరగలేదు. ఇదేమిటని ప్రశ్నించినందుకు ప్రతిపక్షాలను జైళ్లలో బంధించి ప్రజల ప్రజాస్వామ్య హక్కులను హరించారు. కుటుంబ పాలన, అవినీతి, ఆశ్రిత పక్షపాతం పెచ్చరిల్లింది కాంగ్రెస్ హయాంలోనే. రాహుల్ యాత్ర ద్వారా కాంగ్రెస్ తన గత పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. అందుకోసం తాను ప్రాయశ్చిత్త యాత్ర జరుపుతున్నట్లు రాహుల్ ప్రకటించాలి. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు చేరుతున్నాయో లేదో తెలుసుకునేందుకు మోదీ, ఆయన మంత్రులు, బీజేపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నేరుగా ప్రజలను కలుసుకునేందుకు నవంబర్ 15న ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అత్యంత విజయవంతమైంది. కేవలం 50 రోజుల్లోనే బీజేపీ నేతలు 11 కోట్ల మందిని చేరుకున్నారు. మోదీ ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర భారత ప్రజలను ఏకం చేసింది. రాహుల్ జోడో యాత్ర ఏ వర్గాన్నీ ఏకం చేసిన దాఖలాలు లేవు. అభివృద్ధి, సంస్కృతి పరిరక్షణ ద్వారానే ప్రజలను ఏకం చేయగలమని మోదీ రుజువు చేశారు. కాని కులం పేరిట, మతం పేరిట ప్రజలను విడదీసిన చరిత్ర ఉన్న కాంగ్రెస్ ప్రజలను ఏ విధంగా ఏకం చేయగలుగుతుంది? రెండో విడత యాత్రలో రాహుల్ ఈ దేశ ప్రజలకు ఆర్థిక సామాజిక న్యాయం అందిస్తామని చెబుతారట. తమకు ఆర్థిక, సామాజిక న్యాయం భారతీయ జనతా పార్టీ హయాంలోనే లభిస్తోందని ప్రజలు గ్రహించినందునే గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టారు. మూడోసారి పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారని ప్రజల ప్రతిస్పందనను బట్టి అర్థమవుతోంది. రాహుల్ యాత్ర జరుపుతోంది ప్రధానంగా తమ కుటుంబానికి న్యాయం అందించమని ప్రజలను వేడుకోవడం కోసమే. ఆ కుటుంబానికి న్యాయం చేయడమంటే దేశానికి అన్యాయం చేయడమే. కాంగ్రెస్ పార్టీ దౌర్భాగ్యం ఏమిటంటే ఒక కుటుంబం తమ భవిష్యత్తు కోసం ఆ పార్టీని వాడుకుంటుంటే, కుటుంబ భవిష్యత్తులోనే తమ భవిష్యత్తు ఉన్నదని ఆ పార్టీ నేతలు భావించడం! కుటుంబ పరిధికి మించి ఆలోచించలేని దుస్థితిలో ఉన్నందువల్లే కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలపై ఆధారపడుతోంది. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌లో పుట్టగతులు లేవు. ఆస్తుల పంపకంలో తనకు న్యాయం జరగనందుకే షర్మిల ఇప్పుడు అన్నమీద కోపంతో కాంగ్రెస్ పార్టీలో చేరారనడంలో సందేహం లేదు. జగనే కనుక ఆమెను చేరదీసి ఏదో పదవితో పాటు ఆస్తిని పంచి ఇచ్చి ఉంటే ఆమె జగనన్న బాణంగానే ఇప్పటి వరకూ పనిచేస్తుండేవారు కాదా?

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# రేవంత్ సార్ మీరన్న,సామాజికశాస్త్రానికి విలువనివ్వండి !

సమాజంలో మానవమనుగడ గూర్చి క్లుప్తంగా వివరించేది సామాజిక శాస్త్రం.మానవుల మధ్యగల సంబంధాలు,ఆచార సాంప్ర దాయా లు,సంస్కృతీ,కట్టుబాట్లను తెలుపుతూ పరిణామక్రమంలో భాగంగా సామాజి కపరిణితి ఎలా చెందుతుంది ?ఎన్ని కొత్తవిషయాలు పుట్టుకొచ్చి సమస్యలను తలపెడుతున్నాయి ?వాటినెలా పరిష్కరించుకోవాలి ?బంధాలు,అనుబంధాల వల్ల కలిగే లాభాలేంటి ?పరిస్థితులను బట్టి మనిషియొక్క ఆలోచనా రీతిలో మార్పులెలా వస్తాయి ?వాటినెలా నియంత్రించుకోవాలి ?అసలు మనిషి మనిషిలా జీవించడానికి ఏం చేయాలి ?ఎలా చేయాలి ? అని తెలియజేసేదే సామాజికశాస్త్రం.ఈ శాస్త్రంయొక్క అవసరం సమాజంలో ప్రతిఒక్కరికి ఉంటుందనడంలో నిజంలేకపోలేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం ఒక కు గ్రామంగా తయారయి్యంది.పారిశ్రామీకీకరణ,ప్రైవేటీకరణ,పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిచెంది,ప్రపంచమంతటా వ్యాప్తిచెందడంతో నగరీక రణగా వించి,పల్లెలుసైతం నగరాలుగా మారిపోతున్నాయి.పరిణామక్రమంలో బాగంగా క్రమంగా ఒకప్పటి పల్లె వాతావరణం కనుమ రుగవు తున్నది.దానితోపాటు ఉమ్మడికుటుంబాల స్థానంలో వ్యష్టి కుటుంబాలు వెలసి,పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి వలన శ్రమవిభజన పెరిగి,మానవులు క్షణం తీరికలేకుండా యాంత్రికజీవనం గడుపుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.ఒకప్పుడు భారతదేశం అంటేనే కట్టుబాట్లు,సంస్కృతీ,ఆచార సాంప్ర దాయాలకు పుట్టినిల్లు,ఉమ్మడి కుటుంబాలలో చిన్నప్పటినుండి పెద్దలను గౌరవించడం,ఆచార వ్యవహారాలను,నీతి కథలను,సమస్యల పరిష్కా రమార్గాలను,ఒత్తిడిలను జయించడం లాంటి వాటిని పెద్దలనుండి నేర్చుకోవడానికి దోహదపడేవి.కానీ నేడు అలాంటి పరిస్థితులు కనుచూపు మేరలో కూడా కనివించడంలేదు.యాంత్రిక జీవనవిధానంలో చిన్నకుటుంబాలు వెలసి,పుట్టిన పసిపాపలను వివిధ కేర్ సెంటర్లలో ఉంచి భార్యాభర్తలిద్దరూ పొద్దునపోయి రాత్రికొచ్చే ఉద్యోగాలు చేస్తేగానీ నాలుగు డబ్బులు వెనుకేసుకోలేని పరిస్థితులు దాపురిసున్నాయనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు .అంతా పోటీ ప్రపంచంలా తయారయ్యి పిల్లలను సైతం పుస్తకాలను బట్టీపట్టే మిషన్ లా తయారుచేస్తూ ర్యాంకులు,మార్కులంటూ వారిపై ఒత్తిడి తెచ్చే తల్లిదండ్రులెందరో ఉన్నారు.చదువంటే సైన్స్,మ్యాథ్స్ అనేలా ఇంజనీర్స్,సాఫ్ట్ వేర్,డాక్టర్స్ లక్ష్యంగా చేసుకోని చదువులు చదవడం మూలంగా ఆర్ట్స్ లాంటి కోర్సులకు క్రమంగా ప్రాధాన్యత తగ్గుతుండటంతో క్రమంగా ఒకదాని తర్వాత మరొకటి అనేలా ఆయా కోర్సులను తీసివేయడానికి సైతం వెనుకాడటం లేదనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.విద్యార్థిదశలోనే తీవ్రఒత్తిడికి లోనవుతూ,పరీక్షలలో అనుకున్నన్ని మార్కులు రాలేకపోయిన,పోటీ పరీక్షలలో సరైన ర్యాంక్ రాకపోయిన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడటం లేదు.ఉద్యోగరీత్యా ఎక్కువగా సాఫ్ట్ వేర్ కంపెనీలలో వారిచ్చిన టార్గెట్స్ సకాలంలో పూర్తిచేయలేక ఒత్తిడికి లోనవుతూ వివిధ వ్యసనాల బారినపడటం,కుటుంబంలో కలహాలొచ్చి గొడవలు,విడాకులు,పిల్లలపై చిరా



కు,చివరికి మానవ సంబంధాలకే విలువనియ్యనటువంటి పరిస్థితులను అక్కడక్కడా చూడవచ్చు.సమాజంలో నేరప్రవృత్తులు పెరగడం,యువత ఎక్కువగా వివిధ వ్యసనాల బారినపడి సంఘవ్యతిరేక పనులకు పూనుకోని అసాంఘిక చర్యలకు పాల్పడటం,సమస్యల సుడిగుండంలో మునిగి పరిష్కార మార్గాలను వెతుక్కోలేక ఆత్మహత్యలకు పాల్పడటం,రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి వల్ల మనిషి ఒంటరిజీవితాలకు అల వాటు పడటం,ఒత్తిడిలను జయించలేక పలుసమస్యలను కొని తెచ్చుకోవడం,మానవ సంబంధాలను మంటగలిపే కార్యక్రమాలకు పూను కోవడం,స్వార్థపూరితంగా ఆలోచించడం లాంటి కార్యకలాపాలకు పూనుకుంటున్నారంటే చదువుకున్న చదువులో ఆ విషయాలకు సంబంధించిన సమాచారం లేకపోవడమే ప్రధానకారణమేనని చెప్పడంలో ఎలాంటి ఆశ్చర్యమక్కరలేదు.ప్రపంచంలో భారతదేశానికి ఒక విశిష్టస్థానం ఉండటానికి గలకారణం మనదేశంలోని సంస్కృతీ,ఆ చారసాం ప్రదాయా లు,కట్టుబాట్లు,విలువలు,జానపదరీతులు మరియు భిన్నత్వంలో ఏకత్వాన్నీ కలిగి ఉండటమే.వీటిగురించి తెలిపేదే సామాజికశాస్త్రం.సమాజ పరిణా మదశలను,సమాజంలోని మానవసంబంధాలను,సమా జమనుగడను,ఆర్థిక,రాజకీయ,సాంస్కృతిక,సామాజిక అం శాల గూర్చి వివరి స్తుంది.సమాజమనుగడ సక్రమంగా,సరైనరీతిలో కొనసాగాలంటే సమాజంలోని అంతర్గత సంబంధాలు,సంస్కృతీకరణ,సామాజీకరణ,స్తరీకరణ ఏవిదంగా జరుగుతుందో తెలుపుతుంది. ప్రపంచీకరణలో భాగంగా పశ్చాత్యీకరణ మూలంగా క్రమేణా మనదేశంలో ఆచారసాంప్రదాయాలు,సంస్కృతిలో మార్పులకు గురవుతుండడం మూలంగా విద్యావ్యవస్థలో సైతం సమాజశాస్త్రానికి క్రమంగా గుర్తింపు కనుమరుగవుతుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.రాబోయేకాలంలో మనదేశంలో పెనుమార్పులు సంభవించి పల్లె,పల్లెన పట్టణసంస్కృతీ నెలకొని రాబోయేతరానికి మనదేశ ఆచారసాంప్రదాయాలు తెలుసుకునే అవకాశం కూడా కనుమరుగవుతుందా ?అనే అనుమానం కలుగకమానదు. శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానంతో పెనుమార్పులు సంభవించి,రోజుకో ఆవిష్కరణతో శారీరక శ్రమకంటే మానసిక ఆలోచనకే ఎక్కువ విలువనిస్తున్న నేటి ప్రపంచీకరణలో,టెక్నాలజీకి సంబంధించిన పలురకాల నూతనకోర్సులు పుట్టుకొచ్చిన,ఆంగ్లేయుల బారినుండి మనదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిన మహానీయులను మరువకుండా,వారిని విద్యలో భాగంగా ప్రతిఒక్కరం నేర్చుకుంటూనే వున్నాము.అలాగే మన ఉమ్మడికుటుంబాలు,మన విలువలు,ఆచార సాంప్రదాయాలు,జానపద రీతులు,సంస్కృతిలో పలుమార్పులు సంభవించినప్పటికీ వాటివలన మనకు కలిగిన ఉపయోగం,గౌరవాన్ని రాబోయే తరాలవారికీ అందించాల్సిన ఆవశ్యకత లేదా?అందుకే మన రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఈ విషయంపై ప్రత్యేకదృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. గ్రామీణ ప్రాంతాలలోని మానవుల సాధక బాధకాలు,సామాజిక సమస్యల పరిష్కాం మార్గాలు,సమాజాభివృద్ధికి సంబంధించిన విషయాలను ఈ సామాజికశాస్త్రంలో భాగంగా నేర్చుకోవచ్చు.అందుకే ఈ కోర్సు సమాజాభివృద్ధికి చాలా అవసరం. గతంలో సామాజికశాస్త్రం ఇంటర్మీడియేట్,డిగ్రీ,పీజీ స్థాయిలలో ఈ కోర్సు ప్రాధాన్యత ఉన్నప్పటికీని,నేడు మనదేశంలోని ఉత్తర భారతదేశంలో ఈ కోర్సుకి అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న,దక్షిణ భారతదేశంలో అంతటి ప్రాధాన్యతలేదు.మనరాష్ట్రంలోని యూనివర్సిటీలలోని కొన్నింటిలో ఉస్మానియా,కాకతీయ,శాతవాహన యూనివర్సిటీలలో మాత్రమే పరిమితమయ్యి ఉన్నత విద్యనం దిస్తున్నాయి.ఇంటర్,డిగ్రీ కళాశాలలో ఎక్కడకూడా దీని జాడలేదు.అందుకే ఈకోర్సు చదివేందుకు విద్యార్థులు నిరాసక్తత చూపడంలో క్రమంగా పెరుగుతున్నారంటే కారణం చదివినవారికీ ఉపాధవకాశాలు తక్కువగా ఉండటమేనని చెప్పకతప్పదు. సివిల్స్ లో సామాజికశాస్త్రం ఒక ఆప్షనల్ సబ్జెక్ట్ గా ఉండటంతో అన్నికలశాలలో సమాజశాస్త్రాన్ని బోధనాంశంగా పెట్టాలనే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నది.కానీ సంవత్సరాలు గడుస్తున్న ముందుకు సాగడంలేదు.అలాగే రాష్ట్రస్థాయిలో గ్రూప్స్ లాంటి పోటీపరీక్షలలో సామాజికశాస్త్రానికి సంబంధించిన పలుప్రశ్నలు అడగడం జరుగుతుంది.ఉపాధ్యాయవిద్యా కోర్సులు బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్,టీచర్ ట్రైనింగ్ కోర్స్ లలో ఒక సబ్జెక్టును కేటాయించినప్పటికీ బోధనసిబ్బంది కొరతతో విద్యార్థులకు దానియొక్క ప్రాముఖ్యత తెలవకుండా పోతుందనడంలో ఎలాంటి అబద్ధంలేదు. గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు,సంస్కృతీ,ఆచార సాంప్రదాయాలు,కట్టుబాట్లు,విలువలు,వివాహ వ్యవస్థకు సంబంధించిన అంశాలు సైతం సామాజికశాస్త్రం ద్వారా తెలుసుకోవచ్చు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు,గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది.అందుకే గ్రామాభివృద్ధికి సంబంధించిన పలురకాల అంశాలను అధ్యయనం చేయడానికి సామాజికశాస్త్రం తోడ్పడుతుంది.మానసిక రోగులను పరీక్షించడానికి సామాజిక శాస్త్రం ఎంతో తోడ్పడుతుంది.అంటే ప్రతి వైద్యశాలలో ఒక సామాజికశాస్త్ర నిపుణుడు ఉండాల్సిన అవసరం లేకపోలేదు.ఎంతో ఒత్తిడికి గురవుతున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులకు మానసికంగా ఉల్లాసంగా పరచడానికి సైతం ఈ శాస్త్రం ఎంతో అవసరం.పరీక్షలలో తప్పామని కొంతమంది,అనుకున్న ర్యాంక్ రాలేదని మరికొంతమంది,చదువుకోవాలనుకున్న కాలేజీలో సీటురాలేదని ఇంకొంతమంది విద్యార్థులు ఒత్తిడికిలోనై ఆందోళనచెంది ఆత్మహత్యల బారినపడుతున్నారు అంటే వారికి ఈ శాస్త్రంపట్ల అవగాహన లేకపోవడమే కారణం.అందుకే ప్రతివిద్యార్థి సామాజికశాస్త్ర నైపుణ్యాన్నీ తెలుసుకునేటట్లు ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవల్సిన అవసరం ఉన్నది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో అన్ని జూనియర్ కళాశాలలో,డిగ్రీ,పీజీ కళాశాలలో ఈ కోర్సును ప్రవేశపెట్టి,సమాజం గురించి సమగ్రంగా తెలుసుకునే వీలు కల్పిస్తూ,చదివినవారికి ఉపాదావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉన్నది. "ఢిల్లీకి రాజైన,తల్లికి కొడుకే "అన్నట్లుగా నేడు ప్రపంచంలో శాస్త్ర,సాంకేతిక విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినా,మనదేశ సంస్కృతిలో సైతం పెనుమార్పులు సంభవించిన,మన ఆచారాలు,కట్టుబాట్లు క్రమంగా కనుమరుగవుతున్న తరుణంలో వాటిగురించి తెలుసుకునే అవకాశాన్నీ ప్రతివిద్యార్థికి ఏదోఒక స్థాయిలో కల్పించాలి.దేశవ్యాప్తంగా ఉత్తర భారతదేశంలో ఎంతో ప్రాధాన్యతనిస్తున్నా కొన్నిరాష్ట్రాలలో ముఖ్యంగా తెలుగురాష్ట్రాలలో పట్టించుకోవడం లేదన్నది వాస్తవం.అందుకే ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి దానికి తగిన ప్రాధాన్యతను కల్పించడంలో బాగంగా ప్రతివిద్యార్థి చదివేవిదంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.రెండు సంవత్సరాల క్రితమే యూజీసీ ఈ సబ్జెక్ట్ కు ప్రాధాన్యత కల్పించాలని మార్గదర్శకాలు జారీచేసిన,కొన్ని రాష్ట్రప్రభుత్వాలు సైతం ఆ విషయంలో పలు సమావేశాలు నిర్వహించిన,రేపు,మాపు అంటూ పేపర్లో ప్రకటనలకే పరిమితమయ్యాయి.కానీ ఆచరణలో మాత్రం అట్టకెక్కించారని చెప్పవచ్చు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాజానికుపయోగపడే,భావితరాలకు మార్గనిర్దేశకాలు చేసే కోర్సులను గుర్తించడానికి ఒక కమిటీని వేసి,నివేదిక తెప్పించుకోని ఉపయోగపడే సాంప్రదాయకోర్సులకు జీవంపోసే కార్యక్రమాలను చేపట్టి భవిష్యత్ తరాలకు అండగా నిలవాలని,దీనికై సామాజికవేత్తలు ,విద్యావంతుల సహకారాలు కూడా అందివ్వాలని ఆశిద్దాం.

**డా.పోలం సైదులు ముదిరాజ్,**

# నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను అణచలేరు

సంఘీంభావంగా 'జైల్ భరో' నేడే అంగన్‌వాడీ కార్మికుల కడుపులు మాడ్చితే కాళ్ల దగ్గరకు వస్తారని జగన్ ప్రభుత్వం భ్రమించవచ్చు. కాని అంగన్‌వాడీలు ఎన్ని రోజులైనా పోరాడి విజయం సాధించి సగర్వంగా తలెత్తుకుని మాత్రమే పనిలోకి వెళతారు. దీనికి సంఘీభావంగా రాష్ట్రంలో ఉన్న కార్మికులంతా జనవరి 9న జైల్ భరోను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలన్నీ పిలుపునిచ్చాయి. జైల్ భరోను జయప్రదం చేయాలని యావత్ కార్మిక వర్గాన్ని కోరుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా లక్షా ఐదు వేల మంది అంగన్‌వాడీలు 28 రోజుల నుంచి నిరవధిక సమ్మె సాగిస్తున్నారు. ఈ సమ్మెను ఉక్కుపాదంతో అణచాలని రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాను కూడా ప్రయోగించింది. అంగన్‌వాడీ సెంటర్లు తెరుస్తాం. తాళాలు పగల గొడతాం. ఉద్యోగాల నుంచి తొలగిస్తాం. ఎస్మాను ఉపయోగించి వారెంట్ లేకుండా అరెస్టులు చేసి మూడు నెలలు జైల్లో ఉంచుతామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపుల



పర్వానికి దిగింది. మరో వైపున జీతాలు రూపాయి కూడా పెంచం. గ్రాట్యూటీ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా వినం అని రాష్ట్ర ప్రభుత్వం మొండి వాదనలను చేస్తున్నది. కొవ్వెక్కి సమ్మె చేస్తున్నారని పాలకపక్ష ఎమ్మెల్యేలు కొందరు నోరు పారేసుకుంటున్నారు. జనవరి 3న కలెక్టర్ ఆఫీసుల వద్ద బైఠాయింపు సందర్భంగా విజయవాడలో 1200 మంది అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టులు చేసి మహిళా నాయకులపై తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. అత్యధిక మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఒంటరి మహిళలైన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ క్రూరత్వం నగంగా కన్పిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించి అంగన్‌వాడీ సమ్మెను నిషేధించడమంటే ప్రజాతంత్ర హక్కులపై దాడి చేయడమే. రాష్ట్ర ప్రభుత్వం యావత్తు కార్మికవర్గాన్ని రెచ్చగొట్టే చర్య ఇది. విద్యుత్, ఆర్టీసీ లాంటి అత్యవసర రంగాలపై విధించే ఎస్మాను అన్ని రంగాలకు విస్తరించేందుకు మార్గమే అంగన్‌వాడీలపై ప్రయోగం. ఎస్మా అమలు ఉండగానే విద్యుత్తు, ఆర్టీసీలలో అనేక సార్లు సమ్మెలు సాగాయి. ఎస్మా ప్రయోగిస్తే సమ్మెలు జరగవని ప్రభుత్వం భ్రమపడవచ్చు. ఇప్పుడు అంగన్‌వాడీలు గానీ, గతంలో అనేక రంగాల్లో గాని సమ్మెలు కొనసాగాయి. అసలు సమస్యలు పరిష్కరించకుంటే ఎస్మా లాంటి నిర్బంధ బ్రహ్మాస్త్రాలు ప్రయోగించినా కార్మికవర్గం అదరదు, బెదరదు అని పాలకులు గుర్తించాలి. సమ్మె కార్మికుల ప్రాథమిక హక్కు. సమ్మెలు జరగడమంటేనే పాలకుల వైఫల్యాలకు తార్కాణం. కార్మికవర్గం ఊరికే సమ్మెలకు సిద్ధం కాదు. సమ్మెల్లో ఉండే కష్టాలు కార్మికులకు తెలుసు.

# మాల్దీవులకు మోడీ మార్క్... షాక్

మోదీనా.. మజాకా.. మన టూరిజం మీద బతుకుతూ.. మాల్దీవులు ఎగిరెగిరి పడింది. చైనా అండ చూసుకుని మనపైనే తొడకొడదామని ప్రయత్నించి దెబ్బతింది. ఇప్పుడు కొట్టడానికి తొడ కాదు.. చేతిలో తడే లేకుండా పోయే ప్రమాదం ఎదురైంది. అది బతికేదే టూరిజం మీద. అలాంటిది మన ప్రధాని లక్షద్వీప్ పర్యటన విషయంలో కుప్పిగంతులు వేసి.. పిచ్చిపిచ్చి ప్రేలాపనలు చేస్తే ఇండియన్స్ ఊరుకుంటారా? ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టారు. దెబ్బకు విలవిలలాడిపోతోంది. ఎక్కడ మనవాళ్లు వాళ్ల దేశానికి రారో అని భయపడుతోంది. అయినా మాట్లాడే ముందే.. కాస్త ముందూ వెనకా చూసుకోవాలి. నోరు దాటితే ఊరు దాటుతుంది అని తెలియదా? అందుకే మాల్దీవుల పాలకుల పరిస్థితి? ఎలా ఉందంటే.. మనవో సామెత చెబుతాం చూడండి.. కుడితిలో పడ్డ ఎలుక అన్న చందంగా మారిపోయింది. అందుకే మాల్దీవులు బైకాట్ అంటూ గూగుల్ లో ట్రెండ్ అవుతోంది. ఇండియన్స్ దెబ్బ అలా ఉంటుంది మరి. మాల్దీవుల వార్షిక ఆదాయం దాదాపు రూ.29 వేల కోట్లు ఉంటుంది. ఆ చిన్న దేశానికి అది ఓకే. కానీ ఏటేటా పెరుగుతున్న సముద్రమట్టాన్ని చూసి భయపడే ఆ దేశం.. ఇప్పుడు చైనా అండ చూసుకుని మనపైనే బుసలు కొట్టడానికి ప్రయత్నించింది. ఈ మధ్య ప్రధాని నరేంద్రమోదీ.. మన కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకటైన లక్షద్వీప్ కు వెళ్లారు. అక్కడే సముద్రపు ఒడ్డున కాసేపు కలియదిరిగారు. స్నార్కెలింగ్ కూడా చేశారు. దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. అందుకే సాహస యాత్రను కోరుకునే వారు తమ లిస్ట్ లో లక్షద్వీప్ ను కూడా కలపుకోమని చెప్పారు. ప్రధాని స్థాయి వ్యక్తి అలా చెప్పారంటే కేవలం సరదా కోసమో, సంతోషం కోసమో కాదు.. దాని వెనుక మాస్టర్ స్ట్రాటజీ ఉంటుంది కదా. దానిని అర్థం చేసుకోని మాల్దీవుల మంత్రులు.. మోదీ పర్యటనపై పిచ్చి ప్రేలాపనలతో విరుచుకుపడ్డారుమాల్దీవుల యూత్ ఎంపవర్‌మెంట్ డిప్యూటీ మంత్రి మరియం షియునా చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఆమెకు తగిన శాస్తి జరిగింది. లక్షద్వీప్ లో ప్రధాని మోదీ ఉన్న ఒక వీడియోను ఉద్దేశిస్తూ.. అనుచితంగా కామెంట్ చేశారు. దీనిపై భారత్ లో వివిధ వర్గాలు భగ్గుమన్నాయి. బాలీవుడ్ కూడా తీవ్రంగానే స్పందించింది. అక్షయకుమార్ అయితే మన దీవుల్లో పర్యటించి.. మన టూరిజాన్ని సపోర్ట్ చేద్దామని చెప్పేశారు. లక్షద్వీప్ లో మోదీ పర్యటించడం బాగుందని.. అలాంటి పర్యాటక ప్రదేశాలు మన దేశంలో ఉన్నాయంటూ సల్మాన్ అన్నారు. సెలబ్రెటీలు కూడా ఈ స్థాయిలో స్పందించేసరికీ ఒక్కసారిగా అందరి దృష్టి మాల్దీవుల మంత్రుల వ్యాఖ్యలపై పడింది. నెటిజన్లు అయితే మాల్దీవుల



మంత్రుల కామెంట్స్ పై విరుచుకుపడ్డారు. తాము ఆ దేశానికి వెళ్లాలనుకుని హోటళ్లు బుక్ చేసుకున్నామని వాటిని వెంటనే క్యాన్సిల్ చేస్తున్నామని చెప్పారు. భారత్ నుంచి ఈ స్థాయిలో రెస్పాన్స్ వచ్చేసరికీ మాల్దీవుల సర్కార్ కాళ్ల కింద భూమి కంపించినట్లయింది. ఓరి నాయనో.. ఇదెక్కడ తమ కొంపముంచుతుందో అని భయపడింది. అందుకే జరిగిన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేసింది. మరియం వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమంటూ చెప్పింది. ప్రభుత్వానికి వాటితో ఎలాంటి సంబంధం లేదంటూ ఆ మంత్రిపై సస్పెన్షన్ వేటు వేసింది. మరియంతోపాటు ఇతర మంత్రులు మల్షా షరీఫ్, మజీద్ ను సస్పెండ్ చేసింది. చేసిన తప్పును సస్పెన్షన్ ఆర్డర్ తో కడిగేయాలనుకున్నా దానికి సాధ్యం కావడం లేదు. మాల్దీవుల టూరిజాన్ని మన పర్యాటకంతో పోలుస్తూ మంత్రులు చేసిన వ్యాఖ్యలను నిజంగా ఖండించాల్సిందే. వాళ్ల దేశం వాళ్లకు గొప్ప అయితే మన దేశం మనకు చాలా చాలా గొప్ప. అందుకే మరియం షియునా వ్యాఖ్యలపై మన దేశం కూడా తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఈమధ్య మాల్దీవులు తోక జాడిస్తున్నట్టే కనిపిస్తోంది. కిందటేడాది నవంబర్ లో అక్కడ అధ్యక్ష పదవిని మొహమ్మద్ ముయిజ్జు చేపట్టారు. అప్పటి నుంచి దాని వాయిస్ లో తేడా వచ్చింది. అప్పటివరకూ ఇండియా ఫస్ట్ నినాదం, విధానం కాస్తా మారిపోయింది. చైనాపై ప్రేమను పెంచుకుంది. మాల్దీవులు.. హిందూ మహాసముద్రంలో కాస్త వ్యూహాత్మక ప్రాంతంలో ఉంటాయి. అందుకే మనపై దాడి చేసేందుకు వీలుగా ఉంటుందని? చైనా దానికి సపోర్ట్ ఇస్తోంది. అంతే.. డ్రాగన్ అండదండలు చూసుకుని ఇప్పుడది రెచ్చిపోతోంది. మాల్దీవులతో పోలిస్తే మన లక్షద్వీప్ ఆదాయం తక్కువే ఉండొచ్చు. పర్యాటకంగా అంత అభివృద్ధి లేకపోవచ్చు. కానీ మోదీ అక్కడికి వెళ్లిన తరువాత చాలామంది గూగుల్ లో దాని గురించి వెదికారు. మాల్దీవుల రాజధాని మాలేలో ఆర్‌ఓ ప్లాంట్ ఫెయిలవ్వడంతో తాగునీటి ఎద్దడి నెలకొంది. ఒక్క నీటి చుక్క దొరికితే చాలు అన్నంత దారుణంగా పరిస్థితి నెలకొంది. నగరం ప్రజల్లో భయాందోళనలతో నిండిపోయింది. అప్పుడు మాల్దీవులు భారత ప్రభుత్వాన్ని సహాయం కోరింది. ఆ సమయంలో విదేశాంగ మంత్రిగా సుష్మా స్వరాజ్, విదేశాంగ కార్యదర్శి జైశంకర్. ఆపదలో ఉన్నవారికి తక్షణ సాయం అందించడంలో ముందుండే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న సుష్మా స్వరాజ్ మాల్దీవుల విషయంలో కూడా తక్షణ సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ప్రధాని మోడీతో మాట్లాడి మాల్దీవులకు సాయం అందేలా చూశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం మాలే నగరానికి రోజూ 100 టన్నుల తాగునీరు అవసరమవుతుంది. అక్కడికి సహాయాన్ని పంపే బాధ్యతను భారత వైమానిక దళానికి అప్పగించారు. భారత వైమానిక దళం మూడు సి-’17, మూడు ఐఎల్ -76 విమానాలను మోహరించింది. ప్యాక్ చేసిన నీటిని ఢిల్లీ నుంచి అరక్కోణం, అక్కడి నుంచి మాలేకు పంపించారు. సెప్టెంబరు 5వ తేదీ నుంచి 7 వ తేదీ మధ్య ఆర్మీ విమానం ద్వారా 374 టన్నుల తాగునీటిని మాలేకు8 రవాణా చేసింది. ఆపరేషన్ నీరు మాత్రమే కాదు.. భారతదేశం చాలా సందర్భాలలో మాల్దీవులకు సహాయం అందించింది., కోవిడ్ సమయంలో భారతదేశం ఆపరేషన్ సంజీవని నిర్వహించింది. మాల్దీవుల ప్రభుత్వ అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వం ఔషధాలను, అవసరమైన వైద్య వస్తువులను రవాణా విమానం సి--130 ద్వారా మాల్దీవులకు రవాణా చేసింది. ఇది మాత్రమే కాదు, ఇంతకుముందు భారతీయ సైన్యం వైరల్ టెస్ట్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి 14 మంది సభ్యుల వైద్య బృందాన్ని మాల్దీవులకు పంపింది. భారత ప్రభుత్వం మాల్దీవులకు 5.5 టన్నుల అవసరమైన మందులను బహుమతిగా ఇచ్చింది. 3 నవంబర్ 1988న ఆక్రమణదారులు మాల్దీవుల రాజధాని మాలే వీధుల్లోకి చేరుకున్నప్పుడు అక్కడి ప్రభుత్వం భారతదేశం నుండి సహాయం కోరింది. మాల్దీవులలో తిరుగుబాటు ప్రయత్నం ప్రారంభమైనప్పుడు ఆపరేషన్ కాక్టస్ అర్ధరాత్రి ప్రారంభమైంది. భారత ప్రభుత్వం భారత వైమానిక దళానికి చెందిన ఐఎల్-76, ఏఎన్-2, ఏఎన్-32లను మాల్దీవులకు పంపింది. అదే సమయంలో, చుట్టుపక్కల ద్వీపాలు ఐఏఎఫ్ మిరాజ్ 2000ల ద్వారా పర్యవేక్షిస్తునే ఉన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఈ ఆపరేషన్ తో ప్రపంచానికి భారత వైమానిక దళంలోని ఎయిర్‌లిఫ్ట్ సామర్థ్యాన్ని సజీవ సాక్ష్యంగా నిలిచింది. ఇవి మాత్రమే కాదు అనేక సందర్భాలలో భారత ప్రభుత్వం మాల్దీవులకు సహాయం పంపింది. కష్ట సమయాల్లో అండగా నిలిచింది. ఢిల్లీ నుంచి లక్ష ద్వీప్ కు ఎలా చేరుకోవాలి.. లక్ష ద్వీప్ కు ఎలా వెళ్లాలి.. లక్షద్వీప్ కు ఫ్లైట్ లో ఎలా వెళ్లాలి.. ఇలా వివిధ రకాలుగా సెర్చ్ చేశారు. మొత్తానికి మోదీ టూర్ తో లక్షద్వీప్ దశ మారనుంది. అదే సమయంలో నోరు జారిన మాల్దీవులకు మాడు పగిలింది.

## బాలకార్మికులచే పని చేయిస్తే కఠిన చర్యలు


**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**




ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 9 : బాలకార్మికులచే పని చేయించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-10, బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్య, బాలల పరిరక్షణ సమితి చైర్మన్ వాహిద్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంక్షేమం, రక్షణ, పునరావాసంపై అధికారులు సమన్వయంతో పని చేయాలని, బాలకార్మిక వ్యవస్థ సంపూర్ణంగా నిర్మూలించే దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆపరేషన్ స్మైల్-10లో భాగంగా ఈ నెల 1 నుండి 31వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా రైస్ మిల్లులు, భవన నిర్మాణ ప్రదేశాలు, ఇటుక బట్టీలు, గ్లాస్ కటింగ్ ప్రదేశాలు, వ్యాపార సంస్థలు, సముదాయాలను తరుచూ పర్యవేక్షిస్తూ బాల కార్మికులను, భిక్షాటనలో ఉండే పిల్లలను క్యాటగిరీల వారిగా గుర్తించాలని, వారి రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ వారి వయస్సుల ప్రకారం ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ పాఠశాలలో చేర్పించాలని, బాలల పరిరక్షణ కేంద్రాలలో అప్పగించాలని తెలిపారు. బాల కార్మికులచే పని చేయిస్తున్న సంస్థలు, యజమానులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఆపరేషన్ స్మైల్ ద్వారా బాలల సుస్థిర అభివృద్ధి కోసం శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. ప్రతి శాఖ వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఆపరేషన్ స్మైల్-10, బేటి బచావో బేటి పడావో కార్యక్రమాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, బాలల సంరక్షణ అధికారి ఆనంద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కుమార్, పోలీసు శాఖ అధికారులు, సి.డి.పి.ఓ.లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిరక్షణకు కృషి చేయాలి

**జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు)**




ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 9, :విద్యార్థి దశ నుండే సుస్థిర జీవన విధానంతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో భారత పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల శాఖ - తెలంగాణ నేషనల్ గ్రీన్ కోర్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సుస్థిర జీవన విధానం - పర్యావరణం పై నిర్వహించిన వర్క్షాప్లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పర్యావరణ పరిరక్షణ అలవర్చుకోవాలని అన్నారు. బాల్యం నుండే పాఠశాలలు, వీధులు, నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం అలవడితే భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు ఉంటాయని అన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో గ్రీన్ కోర్ పర్యావరణ క్లబ్బుల ద్వారా పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. వర్క్షాప్ కార్యక్రమంలో వ్యర్థాల నిర్వహణ, కంపోస్టింగ్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ, జీవవైవిధ్య రక్షణ అంశాలపై రాష్ట్ర ప్రాజెక్టు అధికారులు బి.విద్యాసాగర్, మేజర్ శివకిరణ్, వెంకటేశ్వర్లు ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ప్రదర్శించిన "ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం" కార్యక్రమం, ఎన్.జి.సి. డైరెక్టర్ సంతోష్ ప్రదర్శించిన మ్యాజిక్ షో ఆకట్టుకుంది. అనంతరం బట్ట సంచులను, పర్యావరణ పరిరక్షణ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కోర్ సమన్వయకర్త గుండేటి యోగేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


























# వసూలు అయ్యేదెలా?

### పేరుకుపోతున్న విద్యుత్ బకాయిలు
### ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేదెలా..?
### జిల్లాలో పెండింగ్ బిల్లులు రూ.74.56 కోట్లు
### సర్కార్ ఆఫీసుల నుంచి రావాల్సినవి రూ.14.87 కోట్లు



మహబూబాబాద్, జనవరి 9 :ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువు తీరాక 24 గంటల విద్యుత్‌పై అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఆస్తులు పెంచామని బీఆర్ఎస్, అప్పులు చేశారని కాంగ్రెస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లలో పరస్పర విమర్శల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగించిన సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వీధిలైట్లు, ఇతరత్రా బకాయిలు పెద్ద ఎత్తున పేరుకు పోయి ఉండడం చర్చనీయాం శమవుతోంది. గిరిజన జిల్లా మహబూబాబాద్‌లోనే దాదాపు రూ.74 కోట్లకు పైగా బకాయిలు ఉండడం అందులోనూ.. ప్రభుత్వ కా ర్యాలయాల పెండింగ్ బిల్లులే సుమారు రూ.15 కోట్లకు పేరుకుపోవడం చూస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ బిల్లులు పెద్దఎత్తున ఉండడం అతిశయోక్తి కాకపోవచ్చు...!

**జిల్లాలో పెండింగ్ బిల్లులు ఇవి...**: మహబూబాబాద్ జిల్లాలో విద్యుత్ శాఖలో తొర్రూ రు, మహబూబాబాద్ డివిజన్లు ఉండగా మొత్తంగా 18 మండలాలు ఉన్నాయి. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 3,28,688 అన్ని రకాల విద్యుత్ మీటర్ల ద్వారా రూ.74.56 కోట్లు బకాయిలు పేరుకుపోగా, ఇందులో పెద్ద మొత్తంలో సర్కార్ కార్యాలయాలకు సంబంధిం చిన బకాయిలు రూ.14.87 కోట్లు ఉండడం గమనార్హం. అనేక సంవత్సరాలుగా పలు శాఖలకు సంబంధించిన కార్యాలయాల విద్యుత్ బిల్లులు పూర్తి స్థాయిలో చెల్లిం చకపోవడంతో ఏకంగా ఒక్క మహబూబాబాద్ జిల్లా లోనే సుమారు రూ.15 కోట్ల వరకు బకాయిలు పడడం చూస్తే.. ఇక రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో సర్కార్ విద్యుత్ బకాయిలు ఏ విధంగా ఉంటాయో అర్థమవు తోంది. జిల్లాలోని గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీ లకు సంబంధించిన 2,987 మీటర్లకు రూ.2.86 కోట్లు విద్యుత్ శాఖకు బిల్లుల రూపంలో చెల్లించాల్సి ఉంది. మంచినీటి బావులు 1,297 మీటర్ల ద్వారా రూ.6.31 కోట్లు, ఎస్సీ కాలనీలకు సంబంధించిన 12,501 మీటర్లు ఉండగా రూ.4.82 కోట్లు విద్యుత్ బిల్లుల బకాయిలు చెల్లించాల్సి ఉంది. గిరిజన తండాలకు సంబంధించి 51,428 మీటర్ల ద్వారా రూ. 18.55 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. వ్యవసాయ బావులకు సంబంధించి రూ.9.07 కోట్లు బకాయిలు పడ్డాయి. ఇలా జిల్లాలో మొత్తంగా రూ.74.56 కోట్లు విద్యుత్ వినియోగదారులు బిల్లుల రూపంలో చెల్లించాల్సి ఉంది.

**సెక్షన్‌ల వారీగా పరిశీలిస్తే...**: జిల్లాలోని తొర్రూరు, మానుకోట డివిజన్ల పరిధిలోని 18 మండలాల్లో రూ.74.56 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయి. ఇందులో మహబూబాబాద్ డివిజన్‌లో 2,02,066 మీటర్లకు గాను రూ.46.46 కోట్లు, తొర్రూరు డివిజన్‌లో 1,26,622 మీటర్లకు రూ.28.10 కోట్లు బకాయిలు ఉన్నాయి. అందులో సెక్షన్‌ల వారీగా పరిశీలిస్తే మానుకోట డివిజన్‌లోని మహబూబాబాద్ రూరల్‌లో అత్యధికంగా 23,776 విద్యుత్ మీటర్లకు గాను రూ.7.06 కోట్లు ఉండగా, అత్యల్పంగా తొర్రూరు డివిజన్‌లోని చిన్నగూడూరు పరిధిలో 5,833 మీటర్లకు గాను రూ.1.53 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇక మానుకోట డివిజన్ పరిధిలోని మహబూబాబాద్ టౌన్ 1లో 15,283 మీటర్లకు గాను రూ.2.54 కోట్లు, మహబూబాబాద్ టౌన్ 2 పరిధిలో 13,380 మీటర్లు ఉండగా రూ.2.02 కోట్లు, కేసముద్రం పరిధిలో 17,460 మీటర్లకు రూ.4.17 కోట్లు, ఇనుగుర్తి పరిధిలో 11,509 మీటర్లకు రూ.2.37 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. అయోధ్యపురంలో 11,664 మీటర్లకు రూ.2.71 కోట్లు, గూడూరులో 11,379 మీటర్లకు రూ.2.60 కోట్లు, కొత్తగూడలో 15,866 మీటర్లకు రూ.6.67 కోట్లు, కురవిలో 16,378 మీటర్లకు రూ.5.12 కోట్లు, సీరోలులో 9,572 మీటర్లకు రూ.2 కోట్లు, డోర్నకల్‌లో 21,756 మీటర్లకు రూ.5.94 కోట్లు, గార్లలో 15,870 మీటర్లకు గాను రూ.3.23 కోట్లు, కొత్తపేటలో 18,193 మీటర్లకు రూ.2.95 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇక తొర్రూరు టౌన్‌లో 19,435 మీటర్లకు రూ.3.46 కోట్లు, చిన్నవంగరలో 15,424 మీటర్లకు రూ.2.83 కోట్లు, పెద్దవంగరలో 11,264 మీటర్లకు రూ.2.14 కోట్లు, నెల్లికుదురులో 11,114 మీటర్లకు రూ.2.30 కోట్లు, మునిగలవీడు 10,898 మీటర్లకు రూ.3 కోట్లు, దంతాలపల్లిలో 12,666 మీటర్లకు రూ.2.19 కోట్లు, నర్సింహులపేట 10,436 మీటర్లకు రూ.1.99 కోట్లు, మరిపెడలో 19,308 మీటర్లకు రూ.6.34 కోట్లు, ఎల్లంపేటలో 10,304 మీటర్లకు రూ.2.29 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి.

## కారులో మంటలు.. డ్రైవర్ క్షేమం



సికింద్రాబాద్..: బేగంపేట్ లో మారుతి ఓమ్నీ వ్యాన్ లో మంటలు చెలరేగాయి.. రహదారి పక్కనే నిలిపి ఉన్న ఓమ్ని వాహనంలో ఒక్కసారిగా మంటలు రావడంతో అందులో ఉన్న డ్రైవర్ అప్రమత్తమై వాహనంలో నుండి దిగిపోవడంతో ప్రమాదం తప్పింది..వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.. అయితే అప్పటికే అగ్ని ప్రమాద దాటికి ఓమిని వ్యాన్ పూర్తిగా దగ్ధమైంది.. స్కూలు విద్యార్థులను తీసుకువెళ్ళే వాహనంగా అగ్ని మాపక అధికారులు తెలిపారు..ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు..

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కేశంపేట్ రోడ్డులో గల ఒక చిన్న అద్దెఇంట్లో మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక సీఐ ప్రతాప్ లింగం తెలిపిన వివరాల ప్రకారం.. జి సుగుణ అనే మహిళ కొడుకుతో కలిసి కేశంపేట రోడ్డులో గల ఇంట్లో జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో తాగుడుకు బానిసైనది. కొడుకుతో గొడవ పడి మరీ డబ్బులు తీసుకుని మద్యం సేవిస్తుండేది. ఈ క్రమంలోనే 20రూపాయల కోసం కొడుకుతో గొడవపడగా అతను చేయి చేసుకోగ ఆమె కింద పడిపోవడం జరిగింది. స్థానికులు గొడవను ఆపేశారు. కూతురు కూడా వచ్చి మందలించి వెళ్లిపోగా ఆమె మరుసటి రోజు కూడా అదే విధంగా తాగి వచ్చి ఇంటిముందు కింద పడిపోగా స్థానికులు ఆమెను ఇంట్లో పడుకోబెట్టారు. ఈరోజు ఉదయం కొడుకు తల్లిని నిద్రలేపడానికి ప్రయత్నించగా తను స్పందించకపోవడంతో స్థానికుల సహకారంతో చూడగా ఆమె అప్పటికే చనిపోవడాన్ని గుర్తించారు. చావుకు గల కారణాలు పోస్టుమార్టం రిపోర్టర్ తర్వాత వెల్లడిస్తామని సీఐ తెలిపారు.

# జహీరాబాద్ బరిలో ఆలెనరేంద్ర కుమారుడు



హైదరాబాద్, జనవరి 9,: లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, జహీరాబాద్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీటు ఆశిస్తూ పలువురు నాయకులూ తమ ప్రయత్నాలు ముమ్మరం చేసారు. జిలాలోని మెదక్ లోక్ సభ స్థానం నుండి రికార్డు స్థాయిలో ఏడూ సార్లు ఎంపీగా గెలిచిన?, మొగలిగుండ్ల బాగా రెడ్డి కుమారుడు జైపాల్ రెడ్డి, మెదక్ ఎంపీగా గెలిసిన మరొక నేత అలె నరేంద్ర కుమారుడు అలె భాస్కర్, 2019 ఎన్నికల్లో బీజేపీకి టికెట్ పైన పోటీచేసి ఓడిపోయిన బాణాల లక్ష్మా రెడ్డి, బీజేపీ పార్టీ నుండి బోధన్ ఎమ్మెల్యే సీటు కోసం విఫలయత్నం చేసిన పారిశ్రామికవేత్త మేడపాటి ప్రకాష్ రెడ్డి సీటు కోసం పోటీవడుతున్నవారిలో ఉన్నారు. జహీరాబాద్ లోక్ సభ స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అందులో జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉండగ, మిగతా నాలుగు నియోజకవర్గాలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాలు ఉన్నాయి. 20 23లో జరి గిన అసెంబ్లీ ఎన్నికల్లో బాన్సువాడ, జహీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ గెలుచుకోగా? కామారెడ్డి స్థానాన్ని బీజేపీ పార్టీ, మిగతా నాలుగు నియోజకవర్గాలను కాంగ్రెస్ పార్టీ గెలిసింది. కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, ప్రస్తుత ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిలను ఇద్దరినీ ఓడించి బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గెలవడంతో? కాషాయ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో కూడా మంచి జోష్ లో కనిపిస్తుంది. జహీరాబాద్ లోక్ సభ స్థానం.. కర్ణాటక, మహారాష్ట్ర కు బోర్డర్ లో ఉండటం కూడా కొంతమేరకు బీజేపీకి కలిసి వస్తుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.గత 2019 లోక్ సభ ఎన్నికల్లో, బీఆర్ఎస్ అభ్యర్థి బిబి పాటిల్ కేవలం 6 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవటంతో, బీజేపీ పార్టీ నాయకత్వం కూడా ఈ నియోజకవర్గాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని ప్రయత్నం చేస్తుంది. పార్టీ జాతీయ కార్యదర్శి ఈ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులతో పలుమార్లు మీటింగ్లు ఏర్పాటు చేసి, వారికీ దిశానిర్ధేశం చేశారు. చివరిసారి ఎన్నికల్లో పోటీచేసిన, బాణాల లక్ష్మా రెడ్డి 1 లక్ష 38 వేల ఓట్లు తెచుకోగా? జహీరాబాద్ లో పార్టీ డిపాజిట్ కోల్పోయింది. అందుకే స్థానికంగా, బలంగా ఉన్న తనకే టికెట్ ఇవ్వాలని బీజేపీ బాగా రెడ్డి కుమారుడు జైపాల్ రెడ్డి కోరుతు న్నాడు. బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షు నిగా ఉన్న తనకు తనకు తండ్రి నరేంద్ర ఇమేజ్, బిసిల ఓటు బ్యాంక్ కలిసొస్తుందని అలె భాస్కర్ భావిస్తున్నారు. పార్టీ నాయకత్వం మాత్రం, ఇప్పటికిప్పుడే ఎవ్వరికి హామీ ఇవ్వకుండా అందరు పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేసి ఎవరికీ టికెట్ ఇచ్చిన గెలిపించుకోవాలని పిలుపునిస్తోంది.

# బరిలో కవిత ఉంటారా... లేదా...?



నిజామాబాద్, జనవరి 9, :బీఆర్ఎస్‌లో లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. కేటీఆర్ ఆధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాల్లో అభ్యర్థులపై సూచన ప్రాయంగా సంకేతాలు ఇస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై చర్చ జరిగినప్పుడు.. వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలను మార్చకపోవడం వల్లనే సమస్య వచ్చిందని.. ఈ సారి అలాంటి తప్పు చేయబోమన్నారు. రెండు సార్లు గెలిచిన ఎంపీ బీబీ పాటిల్ కు ఈ సారి టిక్కెట్ లేదని సంకేతాలు ఇచ్చారని బీఆర్ఎస్ లో చెప్పుకున్నారు. ఇప్పుడు సోమవారం రోజు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ స్థానం నుంచి కవిత పోటీ చేస్తారని ఖచ్చితంగా చెప్పలేదు. దీంతో ఈ సారి ఎంపీగా కవిత బరిలోకి దిగుతారా లేదా అన్నదానిపై సస్పెన్స్ ప్రారంభమయింది. నిజామబాద్ నియోజకవర్గం నంచి కవిత ఓ సారి ఎంపీగా గెలిచారు. గత ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. మళ్లీ నిజామాబాద్ ఎంపీ స్థానం నుంచే బరిలోకి దిగేందుకు ఆమె సన్నాహాలు చేసుకుంటున్నారు. ఆ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ స్థానాల బాధ్యతనూ తీసుకున్నారు. అయితే మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను మూడు స్థానాల్లో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. రెండు చోట్ల బీజేపీ, రెండు చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో అక్కడ బీఆర్ఎస్‌కు ఎదురుగాలి వీచినట్లయింది. అయినా లోక్ సభ ఎన్నికల్లో కవితకు పూర్తి స్థాయిలో మద్దతుగా ప్రజలు ఉంటారని ఆమె అక్కడి నుంచే పోటీ చేస్తారని అనుకుంటున్నారు. అయితే హఠాత్తుగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ సమీక్షలో కవిత పోటీపై ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఆమె పోటీకి వెనుకడుగు వేస్తున్నట్లుగా చెబుతున్నారు. నిజామాబాద్ నుంచి మరో బలమైన అభ్యర్థిని నిలబెట్టాలన్న ఆలోచనలో బీఆర్ఎస్ హైకమాండ్ ఉందని చెబుతున్నారు. కవిత నిజామాబాద్ నుంచి పోటీ చేయడం లేదా అసలు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదా అన్నదానిపై స్పష్టత లేదు. సీటు మారే అవకాశాలపైనా చర్చ జరుగుతోంది. గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అంశాన్ని కవిత పరిశీలిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. నిజామాబాద్ నుంచి కవిత పోటీ చేయకపోతే.. పార్టీ క్యాడర్ కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని.. బరి నుంచి పారిపోయారని విమర్శలు ఎదురవుతాయని అంటున్నారు. గతంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తో కవిత తీవ్రంగా పోటీపడ్డారు. రాజకీయ పరమైన విమర్శలు పరిధి దాటి మరీ చేసుకున్నారు. చాలా సందర్భంగాల్లో అడ్డుకోవడాలు.. ధర్నాలు కూడా జరిగాయి. ఇలాంటి సందర్భంలో నిజామాబాద్ నుంచి కవితనే పోటీ చేయాలన్న అభిప్రాయం వారి క్యాడర్ నుంచి వినిపిస్తోంది.

# ఇక తగ్గనున్న పుస్తకాల బరువు

హైదరాబాద్, జనవరి9, :ఇకపై పాఠశాలలకు వెళ్లడం విద్యార్థులకు భారం కాదు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల బ్యాగుల మోత కనీసం 25 శాతం మేర తేలికకానుంది. ఎదుగుతున్న పిల్లలు బరువైన స్కూల్ బ్యాగులను భుజాలపై మోయలేక ఇబ్బంది పడుతున్నారని వస్తున్న ఆందోళనలపై పాఠశాల విద్యాశాఖ స్పందించింది. బ్యాగుల భారాన్ని తగ్గించేందుకు పాఠ్యపుస్తకాలలోని కాగితపు మందాన్ని తగ్గించాలని విద్యాశాఖ నిర్ణయించింది. పాఠ్యపుస్తకాల పేపర్ మందం చదరపు మీటరుకు 90 గ్రాముల (ఊాఓ) నుంచి 70 ఉఓాకి తగ్గించాలని నిర్ణయించింది. ఫలితంగా పుస్తకాల బరువు 25



నుంచి 30 శాతానికి తగ్గి స్కూల్ బ్యాగ్‌ల బరువు తేలికవుతాయి. ప్రస్తుతం 4.5 కిలోల బరువున్న పదవ తరగతి పాఠ్యపుస్తకాలు పేపర్ మందం తగ్గిన తర్వాత ఒక కిలో మేర తగ్గుతాయని ప్రాథమిక అంచన. పిల్లలపై భారాన్ని తగ్గించడమే కాకుండా, ప్రస్తుతం ముడి పేపర్ సేకరణ 11,000 టన్నుల నుంచి 8,000 టన్నులకు తగ్గనుంది. దీంతో కాగితం కొనుగోళ్లపై విద్యాశాఖ పెద్ద మొత్తంలో ఆదా చేసేందుకు అవకాశం కలిగింది. దీని వల్ల విద్యాశాఖకు రూ. 30 నుంచి రూ. 40 కోట్లు ఆదా అవ్వనుంది. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందించడానికి విద్యాశాఖ రూ.150 కోట్లు ఖర్చు చేసింది.2024 ? 25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని 24.66 లక్షల మంది విద్యార్థులకు ఉచిత కాంపోనెంట్ కింద 2 కోట్ల పాఠ్యపుస్తకాలు అందించనున్నారు. స్కూల్ బ్యాగ్ లోడ్, ఖర్చు తగ్గించేందుకు ఈ ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వ ఎదుట ఉంచినట్లు ఓ అధికారి తెలిపారు. ప్రభుత్వం అనుమతి తెలిపితే విద్యార్థుల పాఠ్యపుస్తకాల బరువు తగ్గుతుందని, పర్యావరణానికి ఇది మేలు చేస్తుందని అన్నారు. టన్నుల కొద్దీ ముడి కాగితపు పదార్థాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణంపై ఇది ప్రతికూల ప్రభావాన్ని కూడా చూపుతుందని అన్నారు.

## ఘనంగా మన్యుసూక్త నవగ్రహ రుద్ర చండీ హెూమం

కుత్బుల్లాపూర్, జనవరి 09, ( ప్రజాపాలన ) : జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్ .రెడ్డి నగర్ నందు గల కాశీ విశ్వేశ్వరాలయంలో మన్యుసూక్త నవగ్రహ రుద్ర చండీ హెూమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే



కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెూమాలు, పూజల ద్వారా కార్యసిద్ధితో పాటు వాతావరణంలోని చీడ పీడలు తొలగి ప్రజలు అయురారోగ్యాలతో జీవిస్తారన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎన్.రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.శంకర్, కోశాధికారి జి. భవత్, ముఖ్య సలహాదారులు ఎం.చంద్రా రెడ్డి, పి. శివరాం రెడ్డి, దేవాలయ అధ్యక్షులు కె మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వర్ రావు, కోశాధికారి డి. సంజీవ రావు, సలహాదారులు పి. రాము, ఎన్. ఎల్.మోహన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్...ఎవరు ఘల్ మంటారో...

వరంగల్, జనవరి 9,: రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న హస్తం పార్టీ హవా కొనసాగుతుందా? పోరాటాల పుటి గడ్డ వరంగల్ లో బ్రేకులు పడ్డ కారు ముందుకు కదులుతుందా అనే సందేహాలు ఎన్నో ఉన్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కలిసొస్తుందా? అనేది ఆసక్తిగా మారింది. తెలంగాణలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీకి పెట్టని కోటగా ఉంది. 2009లో ఎస్సీ రిజర్వ్‌డ్ అయిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి 3 సార్లు ఎన్నికలు జరిగాయి. 2009 కాంగ్రెస్, 2014, 2019లో టీఆర్ఎస్ భారీ మెజారిటీతో విజయం సాధించాయి. 2024 లో మరో మూడు నెలలో జరగబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ తప్పేలా లేదు. రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ గెలుపు ధీమాతో ఉండగా.. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ఓటమితో దిద్దుబాటు చర్యలతో సత్తా చాటడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. ఇక కాషాయదళం ఈసారి వరంగల్ పార్లమెంట్ లో బాగా వేయాలని యోచిస్తుంది. అయితే పార్లమెంటు ఎన్నికల్లో మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇంచార్జి లను సైతం నియమించింది. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు




నియోజక ఇన్చార్జిగా మంత్రి కొండా సురేఖను, బీజేపీ వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఇంఛార్జిగా గరికపాటి మోహన్ రావును నియమించగా.. టీఆర్ఎస్ పార్టీ వెయిటింగ్ లో ఉంది. ఏదేమైనా ఈసారి మూడు పార్టీలు ఢీ అంటే ఢీ అనన్నున్నాయి. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోకి ఏడు అసెంబ్లీ నియోజకవర్గం వస్తాయి. వాటిలో భూపాల పల్లి, పరకాల, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గం అయితే ఇందులో స్టేషన్ఘన్పూర్ మినహా మిగతా ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మూడు పార్టీల నుంచి ఎంపీ సీటు కోసం ముగ్గురు నుంచి నలుగురు పోటీ పడుతున్నారు. బీజేపి 2019 ఎన్నికల్లో అభ్యర్థులు లేక స్థానికేతర్లను తీసుకువచ్చింది. ఈ సారి అభ్యర్థులు ఉన్న బలమైన వ్యక్తి కోణంలో స్థానికేతరున్ని తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తుంది. అయితే కాంగ్రెస్ పార్టీలోకి టీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధుల వలసలు ఎక్కువ కావడంతో పాటు పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని భూపాల్ పల్లి పాలకుర్తి నియోజకవర్గం గెలువగా వరంగల్ తూర్పు వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో కూడా అత్యధిక మెజార్టీ రావడం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చే అంశాలుగా చెప్పవచ్చు. ఇక ఉద్యపార్టీగా టీఆర్ఎస్ స్థాపించిన నాట్ నుండి వరంగల్ ఎంపీ స్థానాన్ని గులాబీ పార్టీ కైవసం చేసుకుంటూ వస్తుంది అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అధికారానికి దూరం అవడంతో పాటు పార్లమెంట్ నియోజకవర్గం లోని ఒక్క నియోజకవర్గ అమ్మినహా మిగతా నియోజకవర్గాలన్నీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవడంతో ఆ పార్టీకి కష్ట కాలంగానే చెప్పవచ్చు. అయితే ఉద్యమ కాలం నుండి ఉద్యమకారులతో పాటు ప్రజలు తమకు అండగాలి సార్ అని ఈసారి కూడా ఎంపీ సీటు గులాబీ పార్టీదే అనే ధీమాలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. బిజెపి అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటలేకపోయింది. అయితే జాతీయ రాజకీయాల్లో బిజెపి ఉండడమే శ్రేయస్కరమని ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీ ఎన్నికల్లో బిజెపికి కలిసివచ్చే అంశంగా చెప్పుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో ఉద్యమం కాలం నుంచి టీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ స్థానాన్ని గెలుచుకుంది. నియోజకవర్గ చరిత్రను చూసినట్లయితే ఎక్కువసార్లు కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఆ తర్వాత టీడీపీ అత్యధిక స్థానాలు గెలిచింది. 1957 నుంచి 2009 వరకు హనుమకొండ పార్లమెంట్ జనరల్ స్థానంగా ఉంది. 2009 తరువాత వరంగల్ నియోజకవర్గంగా మారి ఎస్సీ రిజర్వుడ్ అయింది.

1957 లో సాదిక్ అలీ, కాంగ్రెస్
1962 లో బకర అలీ మిర్జా, కాంగ్రెస్.
1967 లో రామ సహాయం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్
1971 లో ఎస్ బి గిరి, తెలంగాణ ప్రజా సమితి
1977 లో మల్లికార్జున రావు, కాంగ్రెస్.
1980 లో కమాలుద్దీన్ అహ్మద్, కాంగ్రెస్
1984 లో డాక్టర్ కల్పనా దేవి, టీడీపీ.
1989 లో రామ సహాయం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్
1991 లో రామ సహాయం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్
1996 లో అజ్మీర చందూలాల్, టీడీపీ.
1998 లో అజ్మీరా చందులాల్, టీడీపీ.
1999 లో బోడకుంటి వెంకటేశ్వర్లు, టీడీపీ.
2004 లో రవీందర్ నాయక్ ,టీఆరెస్
2008?2009 ఉప ఎన్నిక లో ఎర్రబెల్లి దయాకర్ రావు, టీడీపీ
2009 లో సిరిసిల్ల రాజయ్య , కాంగ్రెస్.
2014 లో కరియం శ్రీహరి, టీఆర్ ఎస్.
2015 లో ఉపఎన్నిక పసునూరి దయాకర్, టీఆర్ ఎస్.
2019 లో పసునూరి దయాకర్, టీఆర్ ఎస్.
2019 లో పసునూరి దయాకర్, టీఆర్ ఎస్.

## వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల అందోళన

రంగారెడ్డి: రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆవరణలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా




లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం కు చెందిన 100 ఎకరాలను హైకోర్టు నూతన భవన నిర్మాణం కోసం కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. కాగా వ్యవసాయ పరిశోధనలు నిర్వహిస్తున్న భూములను హైకోర్టు భవన నిర్మాణం కోసం కేటాయించడం సరికాదు అంటూ విద్యార్థులు పేర్కొంటున్నారు. హైకోర్టు నూతన భవనం కోసం స్థలం కేటాయించడం సమంజసమే అయినప్పటికీ అది వ్యవసాయ, ఉద్యానవన పంటల కోసం పరిశోధనలు నిర్వహిస్తున్న స్థలాన్ని కేటాయించడం ఎంతవరకు సమంజసం అంటూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే 55 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజేంద్రనగర్ లోని వ్యవసాయ వర్సిటీ పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. దీంతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు విద్యార్థులను అదుపులకు తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.

## మంటల్లో కాలుతున్న మహిళ మృతదేహం లభ్యం

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లా మొయినబాద్ మండలం బాకారం గ్రామ రెవెన్యూలో ఉన్న డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ పక్కన మంటలలో కాలుతున్న బాడీని గుర్తించి స్థానికులు పోలీసులకు స మా చారం అందించారు. పోలీసులు వచ్చే వరకు మృతదేహం కాలుతూవుంది. మంటలు ఆర్పీ దర్యాప్తు చేస్తున్నారు మొయినబాద్ పోలీసులు. మృతదేహం పక్కన సగం కాలిన ఫోన్ ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. చంపి ఇక్కడ తీసుకొచ్చి తగులబెట్టారా లేక ఇక్కడే హత్య చేసి తగులబెట్టారా అనే వివరాలు దర్యాప్తులో తెలియాల్సివుంది.


## త్వరలో మరో రెండు గ్యారంటీలు

హైదరాబాద్, జనవరి 9,: తెలంగాణ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించింది కాంగ్రెస్. ఈమేరకు మేనిఫెస్టోలో మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాను గ్యారెంటీలుగా ప్రకటించింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై వ్యతిరేకతతో ఉన్న ప్రజలు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులయ్యారు. నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో ముందుగా ప్రకటించినట్లు ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ దృష్టిపెట్టారు. ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే రెండు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణానికి అనుమతించారు. ఈ రెండు పథకాలు అమలవుతున్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ 28 నుంచి ఐదు గ్యారంటీల లబ్ధిదారుల కోసం వారం రోజులపాటు దరఖాస్తులు స్వీకరించింది ప్రభుత్వం. ఇందుకు ప్రజాపాలన పేరుతో సభలు నిర్వహించింది. జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన సభల్లో 1.25 కోట్ల దరఖాస్తులు వచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో కోటి దరఖాస్తులు ఐదు గ్యారంటీలకు సంబంధించినవి కాగా, 25 లక్షల దరఖాస్తులు రేషన్ కార్డులు, ఇతర అంశాలకు సంబంధించినవని ప్రభుత్వం తెలిపింది. దరఖాస్తుల స్వీకరణ పూర్తయింది. ఈ దరఖాస్తులను ఇప్పుడు ఆన్‌లైన్ చేసే ప్రక్రియ నడుస్తుంది. ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే ఆరు గ్యారంటీల్లో మరో రెండు అమలు చేయాలని భావిస్తోంది. ఇందులో రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేలా కసరత్తు చేస్తున్నారు. ఈమేరకు క్యాబినెట్‌లో చర్చించి ఆమోదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెల్ల రేషన్‌కార్డు ఉన్న అందరికీ సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ల విద్యుత్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ గురి

హైదరాబాద్, జనవరి 9,: అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అత్యధిక సీట్లు గెల్చుకునేందుకు పట్టుదలగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా.. కొత్తగా ఇంచార్జుల్ని నియమించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ అత్యధిక పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించాలని ఆ పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఇప్పటికే తెలంగాణ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ నియమించింది. తెలంగాణ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డిని అధిష్టానం నియమించింది. ఈ కమిలో రేవంత్ రెడ్డితో పాటు మొత్తం 25 మంది ఉన్నారు. మరో ముగ్గురు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. తాజాగా పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా కో-ఆర్డినేటర్లను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది.

తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఏఐసీసీ నియమించిన కో-ఆర్డినేటర్లు వీరే
అదిలాబాద్ (ఎస్టీ) ? డి. అనసూయ (సీతక్క)
పెద్దపల్లి (ఎస్సీ) ? డి. శ్రీధర్ బాబు
కరీంనగర్ ? పొన్నం ప్రభాకర్
నిజామాబాద్ ? టి. జీవన్ రెడ్డి
జహీరాబాద్ ? పి. సుదర్శన్ రెడ్డి



మెదక్ ? దామోదర్ రాజనర్సింహ
మల్కాజిగిరి ? తుమ్మల నాగేశ్వరరావు
సికింద్రాబాద్ ? మల్లు భట్టి విక్రమార్క
హైదరాబాద్ ? మల్లు భట్టి విక్రమార్క
చేవెళ్ల ? రేవంత్ రెడ్డి
మహబూబ్ నగర్ ? రేవంత్ రెడ్డి
నాగర్ కర్నూల్ (ఎస్సీ) ? జూపల్లి కృష్ణారావు
నల్గొండ ? ఉత్తమ్ కుమార్ రెడ్డి
భువనగిరి ? కోమిరెడ్డి వెంకట్ రెడ్డి
వరంగల్ (ఎస్సీ) ? కొండా సురేఖ
మహబూబాబాద్ (ఎస్టీ) ? పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
ఖమ్మం ? పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

లోక్‌సభ ఎన్నికల కోసం సమాయత్తం అవుతున్న కాంగ్రెస్ పార్టీ.. క్లస్టర్ల వారీగా స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేసింది. దేశంలోని రాష్ట్రాలు/యూటీలను 5 క్లస్టర్లుగా విభజించి.. కమిటీలను నియమించింది. శుక్రవారం ఈ మేరకు కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన రిలీజ్ చేశారు. తెలంగాణతో పాటు సౌతిండియాలోని కర్నాటక, తమిళనాడు, కేరళ, లక్ష్యద్వీప్, పుదుచ్చేరిలను క్లస్టర్ ?1లో చేర్చిందిపార్టీలోని సీనియర్ నేతలతో పాటు మంత్రులను, నేతలను సమన్వయం చేసుకునేలా త్వరలోనే ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. త్వరలో లోక్‌సభ నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ఏఐసీసీ అగ్రనేతలతోపాటు టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మంత్రులు, పార్టీలోని ముఖ్యనేతలతో సమావేశమై వ్యూహాలపై చర్చించనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పార్టీ సీనియర్ నేతలతో సమావేశాన్ని కూడా నిర్వహించింది. ఈ ఎన్నికల్లో అభ్యర్థులను ఎవరిని బరిలో దింపాలనే అంశంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టుగా సమాచారం. అయితే ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన వారికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. అయితే ఎమ్మెల్యే టికెట్ కోసం రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాలామంది సీనియర్ నేతలు ఆశావహులుగా ఉన్నారు.

## తగ్గిన చికెన్ ధరలు



హైదరాబాద్, జనవరి 9,: మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి.. బియ్యం నుంచి పప్పుల వరకు.. కూరగాయల నుంచి నాన్ వెజ్ వరకు.. అన్ని ధరలు విపరీతంగా పెరిగాయి.. ఇటీవల చికెన్ రేటుకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. కిలో రూ.250 వరకు చేరింది. కార్తీకమాసం ముగిసిన తర్వాత చికెన్ రేటు గణనీయంగా పెరుగుతూ వచ్చింది.. రూ.150 రూపాయల ఉన్న కిలో చికెన్ ధర ఒక్కసారిగా 250కి చేరింది.. న్యూఇయర్ వేళ కూడా రేట్లు భారీగా పెరిగాయి. ఆ తర్వాత చికెన్ ధరలు స్వల్పంగా తగ్గుతూ వచ్చాయి. డిమాండ్ పెరగడం, ఉత్పత్తి తగ్గడం లాంటి పరిణామాలతో రేట్లు పెరిగాయి.. అంతేకాకుండా కోడిగుడ్ల రేట్లు కూడా భారీగా పెరిగాయి. ఒక్కో గుడ్డు బహిరంగ మార్కెట్ లో ఏడు రూపాయల నుంచి 8 రూపాయలుగా ఉంది. దీంతో మాంసం కొనలేక, గుడ్లు తినలేక మాంసం ప్రియులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ తరుణంలో మాంసం ప్రియులకు అదిరిపోయే శుభవార్త.. ఎందుకంటే పెరిగిన చికెన్ ధరలు మళ్లీ భారీగా తగ్గాయి. మొన్నటి వరకు భారీగా పెరిగిన చికెన్ ధరలు తగ్గాయి. ఇటీవల రూ. 250 పలికిన చికెన్ ఇప్పుడు.. రూ.150 కి పడిపోయింది. ప్రస్తుతం మార్కెట్ లో కిలో స్కిన్ లెస్ చికెన్ రూ. 150 ? 160 విక్రయిస్తున్నారు. విత్ స్కిన్ రూ.120-130 వరకు ఉంది. అయితే, డిమాండ్ కంటే సప్లయ్ ఎక్కువగా ఉండటంతో ధర తగ్గినట్లు షాపుల యజమానులు పేర్కొంటున్నారు. తగ్గిన చికెన్ ధరలు సంక్రాంతి వరకు ఇలానే కొనసాగితే పండగ సీజన్‌లో భారీ విక్రయాలు జరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. అయితే, కోడి ధరలు మాత్రం అలానే కొనసాగుతున్నాయి. ఒక్కో గుడ్డు మార్కెట్ లో 6 నుంచి 7రూపాయలు పలుకుతోంది. ఇదిలాఉంటే.. కూరగాయలు ధరలు మాత్రం షాకిస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన కూరగాయల ధరలు.. అలానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కేజీ టమాట రూ.30 గా ఉంది.. అన్ని రకాల కూరగాయల ధరలు.. 40పైగానే పలుకుతున్నాయి.

## శాసనసభా పక్ష నేతగా వెంకటరమణారెడ్డి...!



బీజేపీ జాతీయ జనరల్ సెక్రటరీ తరుణ్ చుగ్‌లు తమ పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకున్నారు. అయితే నేతను ఎంపిక చేసే ందుకు ఒక్కో ఎమ్మెల్యే ఒక్కో అభిప్రాయం చెప్పినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్, జనవరి 9,: తెలంగాణ ఎన్నికల ఫలితాలు వచ్చి నెల రోజులు గడిచిపోయాయి. కానీ ఇప్పటికీ కూడా బీజేపీ తమ శాసన సభా పక్ష నేతను ఎన్నుకోలేదు. ఈ నేపథ్యంలో శాసనసభా పక్ష నేతను ఎంపిక చేసే ప్రయత్నంలో భాగంగా తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఈసారి బీజేపీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొం దినవారిలో గోషామహాల్ ఎమ్మెల్యే రాజసింగ్, నిర్మల్ ఎమ్మెల్యే మహే శ్వర్ రెడ్డి మినహా అందరూ కొత్త వారే. అంటే ఈ ఎన్నికల్లో 8 మంది బీజేపీ నుంచి గెలుపొందగా అం దులో ఆరుగురు కొత్తవారే. అయితే రాజసింగ్‌తో సహా మరికొందరు ఎమ్మెల్యేలు శాసనసభాపక్ష నేత పదవి కోసం పోటీ పడుతున్నారు. రాజసింగ్ పార్టీకి సీనియర్ నాయకులు. మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలిచారు. శాసనసభాపక్ష నేతగా తనకు అవకాశం కల్పించాలని రాజసింగ్ పార్టీ పెద్దలను కోరినట్లు తెలుస్తోంది. అలాగే నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈయన కూడా బీజేపీ ఎల్పీ నేతగా అవకాశం ఇవ్వాలంటూ పార్టీ పెద్దలను కోరినట్లు సమాచారం. అయితే ఎక్కువమంది ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డిని శాసనసభా పక్ష నేతగా ఎంపిక చేయాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు కామారెడ్డిలో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డిలను ఓడించిన వెంకటరమణ రెడ్డికి కూడా ఈ పదవి ఇస్తే ఎలా ఉంటుందని తరుణ్ చుగ్ అడగగా.. ఇందుకు ఎమ్మెల్యేలు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలు స్తోంది. మరోవైపు బీసీగా తనకు శాసనసభా పక్ష నేతగా అవకాశం ఇవ్వాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా కోరినట్లు సమాచారం. అయితే పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చర్చించిన తర్వాతే శాసనసభా పక్ష నేతను ఎంపిక చేస్తామని తరుణ్ చుగ్ స్పష్టం చేశారు. అయితే బీజేపీ అధిష్ఠానం ఎవరిని ఎంపిక చేస్తుందనే దానిపై ఆసక్తి నెలకొంది.

